



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదం
**ఆరుగురు మృతి**
- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

2

మంత్రి లోకేష్ సంతాపం
- బాధిత కుటుంబాలకు
అండగా ఉంటామని భరోసా

4

# ఏపీకి రక్షణరంగ పరిశ్రమలు కోరాం



- ఏపీలో సైనిక కంటోన్మెంట్ ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ
- కేంద్ర అనుమతి రాగానే పోలవరం-బనకచర్ల పనులు
- 2027నాటికి పోలవరం పూర్తి చేస్తాం
- గత ప్రభుత్వం రూ.1.2 లక్షల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టింది
- గత పాలకులు విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు
- ఢిల్లీ పర్యటనలో ఏడుగురు కేంద్రమంత్రులతో సీఎం భేటీ
- రాష్ట్రానికి ఆర్థిక సాయంపై సానుకూల స్పందన వచ్చిందన్న సీఎం

2

## చరిత్రలో నిలిచేలా
# కడప మహానాడు



- ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- కడప జిల్లాపై ప్రత్యేక దృష్టి
- అన్ని నియోజకవర్గాల నుంచీ భారీగా జనసమీకరణకు కార్యాచరణ

6

## కోకో రైతులను
# ఆదుకుంటాం

- కిలో రూ.500 ధరకు గింజలు కొనుగోలు
- పొగాకు రైతులకూ అండగా ఉంటాం
- ఇది రైతు పక్షపాత ప్రభుత్వం
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

4



## 2029లో వైసీపీకి అంత్యక్రియలే

- టీడీపీలో కొనసాగుతున్న ఎన్టీఆర్ బ్రాండ్
- దేశానికే దిక్సూచిగా చంద్రబాబు నాయుడి విజన్
- అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం విషయంలో తాత, తండ్రికి దీటుగా లోకేష్
- మూడు తరాలతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది
- పెద్దాయన ఎన్టీఆర్‌ను భారతరత్నతో గౌరవించాలి
- నెల్లూరు మహానాడులో సోమిరెడ్డి

6






### వివిధ శాఖల సమన్వయంతో
## సీజనల్ వ్యాధుల నియంత్రణ

- రానున్న వర్షాకాలంలో డ్రోన్లు, యాప్‌ల ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలి
- అధికారులు, సిబ్బంది ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాలి
- అలసత్వాన్ని సహించేది లేదు
- కోవిడ్ పై ఆందోళన అనవసరం- జాగ్రత్తలు చాలు
- అధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్

7

## టీడీపీకి పునాది కార్యకర్తలే

- వారివల్లే 43 ఏళ్లుగా ఆటుపోట్లు తట్టుకుని ఎగురుతున్న పసుపు జెండా
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- వైసీపీ హయాంలోనే పొగాకు రైతులకు అన్యాయం
- ప్రకాశం జిల్లా మహానాడులో మంత్రి డోలా

6



# ఏపీకి రక్షణరంగ పరిశ్రమలు కోరాం

- ఏపీలో సైనిక కంటోన్మెంట్ ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ
- కేంద్ర అనుమతి రాగానే పోలవరం-బనకచర్ల పనులు
- 2027నాటికి పోలవరం పూర్తి చేస్తాం
- గత ప్రభుత్వం రూ.1.2 లక్షల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టింది
- గత పాలకులు విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
- ఢిల్లీలో మీడియా సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు
- ఢిల్లీ పర్యటనలో ఏడుగురు కేంద్రమంత్రులతో సీఎం భేటీ
- రాష్ట్రానికి ఆర్థిక సాయంపై సానుకూల స్పందన వచ్చిందన్న సీఎం



న్యూఢిల్లీ (చైతన్య రథం): విభజన చట్టాన్ని సవరించి రాజధానిగా అమరావతిని గుర్తించమని అమిత్ షాను కోరామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. లేపాక్షి- ఓర్వకల్లు ప్రాంతంలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, రాష్ట్రానికి ఏరో స్పేస్ ప్రాజెక్టులు కేటాయించమని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే పోలవరం-బనకచర్ల పనులు ప్రారంభిస్తామని, 2027నాటికి పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పదేళ్ల సమయం పడుతుందని, రాష్ట్ర పునర్నిర్మాణ హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. గత పాలకులు రూ.1.2 లక్షల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టారన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఏడుగురు కేంద్రమంత్రులను కలిసిన సీఎం చంద్రబాబు రాష్ట్రానికి ఆర్థికసాయంపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.

### గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ

కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖామంత్రి ప్రహ్లాద్ జోషిని కలిశాను. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చాను. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని ప్రహ్లాద్ జోషిని కోరాము. గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారు . సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాము. సూర్యఘర్ కింద రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ సౌకర్యం కల్పించాలని కోరాము. సూర్యఘర్ కింద ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ అందిస్తాము. కుసుమ్ కింద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతి ఇచ్చింది. ఏపీ గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారవుతుంది. గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుంది .

### ఏపీలో సైనిక కంటోన్మెంట్ ఏర్పాటు

రక్షణశాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ కలిశాను. ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపాను. మన సైనికశక్తిని చూసి దేశం గర్వపడుతోంది. జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్ లో 6 వేల ఎకరాలు అందుబాటులో ఉంది . ఈ క్లస్టర్ ను మిస్సైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాము. స్పేస్ ఇండస్ట్రీకి సంబంధించి శ్రీహరికోట లాంచింగ్ ప్యాడ్ ఉంది. ఆ ఏరియాలో 2 వేల ఎకరాల్లో క్లస్టర్ ఏర్పాటు చేసి ప్రైవేటు శాటిలైట్ మ్యానుఫ్యాక్చరింగ్ లాంచింగ్ చేపడతాం. దానిపై కసరత్తు జరుగుతోంది. మరోవైపు లేపాక్షి-మడకశిర క్లస్టర్ లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు, విశాఖ-అనకాపల్లి క్లస్టర్ లో నేవల్ ఎక్స్ పరిమెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కర్నూలు - ఓర్వకల్లు క్లస్టర్ లో మిలిటరీ డ్రోన్స్, రొబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెంట్స్ తయారీ చేయాలని కోరాము. అలాగే తిరుపతి ఐఐటీలో డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పెట్టాలని కోరగా...మా ప్రతిపాదనలకు రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు.

### 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం

ఏపీ జీవనాడి 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇదే అంశంపై జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో చర్చించాను. పోలవరం వేగం, నాణ్యతలో రాజీపడబోము. రూ.400 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం దెబ్బతీసింది. గత పాలకుల నిర్వాకం వల్ల మళ్లీ రూ.980 కోట్లు పెట్టి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాము. అలాగే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్లు ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు ఈ ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. దీనికి ఎవరూ వ్యతిరేకం కాదు. తెలంగాణలో కూడా గోదావరిపై కొన్ని ప్రాజెక్టులు చేస్తున్నారు. అక్కడ మిగులు నీరు మనకు వస్తే ఉపయోగమవుతుంది. వందేళ్లలో 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. సముద్రంలోకి పోయే 200 టీఎంసీలను కరువు ప్రాంతానికి ఉపయోగించాలని నిర్ణయించాం. సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం . కేంద్రం అనుమతి ఇవ్వగానే ప్రాజెక్టు ప్రారంభిస్తాం.

### చట్టాన్ని సవరించి రాజధానిగా అమరావతిని గుర్తించండి

శాంతిభద్రతలపై 24 రాష్ట్రాలతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్షించారు. శాంతిభద్రతలకు సంబంధించి హోంమంత్రి కొన్ని సూచనలు ఇచ్చారు. చట్టాన్ని సవరించి రాజధానిగా అమరావతిని గుర్తించాలని అమిత్ షాను కోరాము. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగా మూడు రాజధానుల పేరుతో ప్రజల భవిష్యత్‌తో ఆటలాడుకుంది. ఇలాంటి సదర్భంలో స్థానిక రైతుల కోరిక మేరకు అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ చట్ట సవరణ చేయమని హోంమంత్రిని కోరాను. దీంతోపాటు ఆర్టీఈ అంశాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లాం.

### రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరాం

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించాము. పూర్వోదయ పథకానికి మరికొన్ని నిధులు ఇవ్వాలని, పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు ఆర్థికంగా సహకరించాలన్న మా ప్రతిపాదనలకు ఆర్థికమంత్రి సానుకూలంగా స్పందించారు.

### విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం


గత ఐదేళ్లలో చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బాగుచేసేందుకు పదేళ్ల సమయం పడుతుంది. ఎన్డీఏ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకుంటున్నాం. అన్ని విభాగాల్లోనూ డ్యామేజ్ చేశారు. ఎప్పుడూ చూడని విధ్వంసం జరిగింది. ఆర్థికంగా వెసులుబాటులేని పరిస్థితి . చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ , రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం. 29 వేలమంది రైతులు, 34 వేల ఎకరాలు ఇవ్వడం చాలా గొప్ప విషయం. ఎవరెన్ని కుయుక్తులు చేసినా అమరావతిని చిన్నాభిన్నం చేయలేకపోయారు. మొన్ననే బెంగుళూరు ఎయిర్ పోర్టు టెర్మినల్ 2 చూశాను. చాలా బాగుంది. దాన్ని మించిన ఎయిర్ పోర్టును ఏపీలో నిర్మిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## కుంకీ.. గొప్ప అడుగు!



అమరావతి (చైతన్య రథం): అటవీ శివారు ప్రాంతాల్లోని రైతుల పంటల రక్షణకు కుంకీ ఏనుగులను అందించి సహకరించిన కర్నాటక ప్రభుత్వానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ 'ఆంధ్రప్రదేశ్‌కు శిక్షణ పొందిన కుంకి ఏనుగులను పంప డంలో ఉదారంగా మద్దతిచ్చిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర్ కండేకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సమస్య పరిష్కారానికి అత్యంత చొరవ చూపిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అభినందనలు. అద్భుతమైన కుంకీ ఏనుగులు మన రైతులను, వారి పంటలను అడవి జంతువుల బెడదనుండి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వసిస్తున్నా. చొరవతో అద్భుతమైన అడుగును సాధ్యం చేసిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషికి అభినంద నలు' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ప్రకాశం జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




అమరావతి (చైతన్య రథం): ప్రకాశం జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం పై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద లారీ,కారు ఢీకొన్న ఘటనలో స్టువర్టుపురానికి చెంది న ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మహానంది వెళ్తొస్తున్న భవానీ, నరసింహన్, బబ్లూ, దివాకర్, సన్నీ, అంకాలు మృతి బాధాకరం మన్నారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి ప్రమాదానికి గల కారణాలను అధికారు లను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

# క్లీన్ ఎనర్జీకి నాయకత్వం వహిస్తాం



అమరావతి (చైతన్యరథం): రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం కేటాయింపులపై కేంద్ర పునరుత్పాదక ఇంధన మంత్రి ప్రహ్లాద్‌జోషితో ఫలవంతమైన సమావేశం జరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలోవున్న సీఎం చంద్రబాబు కేంద్ర ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం అనంతరం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం కేటాయింపు కోసం కేంద్ర పునరుత్పాదక ఇంధన మంత్రి ప్రహ్లాద్‌జోషితో ఫలవంతమైన సమావేశం జరిగింది. 20 లక్షల ఎస్సీ ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్, బీసీ వినియోగదారులకు సబ్సిడీ యాక్సెస్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10,000 రూఫ్‌టాప్ యూనిట్లు సాధించడం మా లక్ష్యం. కేంద్రం మద్దతుతో ఇంధన ఖర్చులను తగ్గించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలను శక్తివంతం చేయడమే కాదు, భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ పరివర్తనకు నాయకత్వం వహిస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రెండు, మూడు రోజుల్లో

# కేరళను తాకనున్న నైరుతి

**- రాష్ట్రానికి మరో రెండు రోజులు వర్షసూచన**



అమరావతి (చైతన్యరథం): రెండు, మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని వాతావరణ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 27న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తెలంగాణకు మరో నాలుగు వర్ష సూచన చెప్పారు. తెలంగాణలోని ఆరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. కోస్తాంధ్రలో అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు, ఒకటి రెండుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఎన్టీఆర్, గుంటూరు,పల్నాడు, కృష్ణా జిల్లాల్లో భారీవర్షాలు, పలుచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

# మద్యం స్కాంలో జగన్ జైలుకెళ్లడం ఖాయం

**- బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**



అమరావతి (చైతన్యరథం): మోసాలు చెయ్యడం, అబద్ధాలు చెప్పటం, తప్పుడు ప్రచారం చేయడంలో జగన్ రెడ్డిని మించిన వాళ్లు ఉండరని కడప జిల్లా జమ్మలమడుగు ఎమ్మెల్యే సీహెచ్ ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాకరేపుతోన్న లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం జగన్ జైలుకెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్ర పరిస్థితి, లిక్కర్ స్కాంకు సంబంధించి మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న ఆయన.. వైఎస్ జగన్ గత ఐదేళ్లలో చేసిన అప్పులు రాష్ట్రానికి గుదిబండగా మారాయన్నారు. అయినా, కేంద్రం సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. జగన్ జైలుకెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ కనుమరుగయ్యే పరిస్థితి రాక మానదని జోస్యం చెప్పారు. లిక్కర్ కేసులో జైలుకెళ్లడం తప్పదని తెలిసే జగన్ నిత్యం మీడియా ద్వారా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## బనకచర్లకు సహకరించమని

# కేంద్రాన్ని కోరాం: చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఏపీకి అత్యంత ఉపయుక్తమైన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలోవున్న సీఎం చంద్రబాబు శుక్రవారం కేంద్ర జలశక్తి మంత్రి ఏఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. అనంరతం ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ 'ఆంధ్రప్రదేశ్‌లోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో నీటి భద్రతను పెంపొందించేందుకు సమర్ధవంతమైన చర్యలపై కేంద్ర జలశక్తి మంత్రి ఏఆర్ పాటిల్‌తో చర్చించడం ఆనందంగా ఉంది. పోలవరం- బనకచెర్ల ప్రాజెక్టుకు సహకరించమని కోరుతూనే.. తాగునీరు, ప్రాంతీయ వృద్ధికి మద్దతునిచ్చే స్థిరమైన పరిష్కారాలపై దృష్టి పెడుతున్నట్టు వివరించాను. స్వర్ణాంధ్ర -2047 సాధనలో భాగంగా ముందుచూపుతో బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం మద్దతు తెలపడం ఆనందంగా ఉంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



### కేంద్ర ఆర్థిక మంత్రితో...

'ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఫలప్రదమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకెళ్లే లక్ష్యంతో కీలకమైన పోలవరం-బనకచెర్ల ప్రాజెక్టు గురించి చర్చించాము. కేంద్ర-రాష్ట్ర సహకారంతో నడిచే ఈ నదుల అనుసంధానం మన ప్రజలకు నీటి లభ్యత మరియు దీర్ఘకాలిక అభివృద్ధిని నిర్ధారిస్తుంది' అని సీఎం చంద్రబాబు మరో ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఆత్మనిర్భర్ భారత్‌కు ఏపీ దోహదం: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఆత్మనిర్భర్ భారత్‌లో ఇతోధిక పాత్ర పోషించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలోవున్న సీఎం చంద్రబాబు శుక్రవారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఆత్మనిర్భర్ భారత్‌కు ఏపీ ఎలా సహకరించగలదో రక్షణ మంత్రికి వివరించిన అనంరతం.. చర్చించిన అంశాలను ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సంతృప్తికరమైన సమావేశం జరిగింది. భారతదేశ రక్షణ, అంతరిక్ష భవిష్యత్‌కు ఏపీ ఒక మూలస్తంభంగా ఎదగడానికి సమగ్రమైన రోడ్‌మ్యాప్‌పై చర్చించాము. థీమాటిక్ డిఫెన్స్ హబ్‌లు, డీఆర్‌డీవో -లింక్డ్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు, విధాన ఆవిష్కరణల వరకు ప్రతిపాదనలతో, ఆంధ్రప్రదేశ్ ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడటానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నట్టు తెలిపాము. కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రోత్సహించడమే కాదు, అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మేజర్ రామ్‌గోపాల్ నాయుడికి సీఎం చంద్రబాబు అభినందనలు

దేశం గర్వించదగ్గ జవాన్, కీర్తిచక్ర అవార్డు గ్రహీత మేజర్ రామ్‌గోపాల్ నాయుడుని ఢిల్లీలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభినందించారు.



ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సరిహద్దుల్లో ఉగ్రదాడులను ఎదుర్కోవటంలో రామ్మోహన్‌నాయుడు ప్రదర్శించిన అసాధారణ పరాక్రమాన్ని చూసి దేశం గర్విస్తోందన్నారు. సాహసోపేతమైన ఆపరేషన్ లో ఉగ్రవాదులను అంతమొందించిన తీరు దేశం పట్ల ఆయన నిబద్ధతకి నిలువెత్తు నిదర్శనం అన్నారు. మేజర్ రామ్‌గోపాల్ నాయుడు అంకిత భావం, త్యాగం, దేశభక్తి రాబోయే తరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆరుగురి మృతి కలచివేసింది

- **మంత్రి లోకేష్ సంతాపం**
- **బాధిత కుటుంగాలకు అండగా ఉంటామని భరోసా**

అమరావతి (చైతన్యరథం): ప్రకాశం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. మహానంది దైవదర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదంలో దుర్మరణం పాలవడం బాధాకరమన్నారు. ప్రమాద ఘటనపై అధికారులనుండి వివరాలు తెలుసుకున్నాను. బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటాం. మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానంటూ, మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రకాశం జిల్లాలోని కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని వెల్లడించారు.



### మంత్రుల దిగ్భ్రాంతి

ప్రకాశం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరావజనేయస్వామి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో మాట్లాడి ప్రమాదం పై వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రోడ్డు భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు రవాణామంత్రి మండిపల్లి ఆదేశాలు జారీచేశారు.



## కడపలో అత్యంత ఘనంగా మహానాడు

- **అన్ని వసతులతో పకడ్బందీగా ఏర్పాట్లు**
- **మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి**

కడప (చైతన్యరథం): కడప జిల్లాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. కడప సమీపంలోని చింతకొమ్మదిన్నె మండ లం, పబ్బాపురం సమీపంలో నిర్వ హించే మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను సహచరమంత్రులతో కలిసి శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత తొలిసారిగా కడపలో నిర్వహిస్తున్న మహానాడుకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈనెల 27, 28, 29 తేదీలలో మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తామన్నారు. న భూతో న భవిష్యత్ అనే విధంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివస్తారన్నారు. పెద్దసంఖ్యలో తరలివచ్చే జనం రద్దీని దృష్టిలో ఉంచుకొని భోజన, వాహన పార్కింగ్, తదితర వసతులన్నీ మరింత పకడ్బందీగా చేస్తున్నామన్నారు. కోటి పైచిలుకు సభ్యత్వాలు గల తెలుగుదేశం పార్టీ కేడర్‌ను మరింత పెంచేందుకు తమ వంతు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా మునిసిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించామన్నారు. రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు గువ్వల చెరువు సమీపంలో భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహానాడులో ఏర్పాటు చేసే జర్మన్ హాంగర్స్ గ్యాలరీలు, వీఐపీల గ్యాలరీలను పర్యవేక్షించారు.

### రాంగోపాల్ నాయుడికి కీర్తిచక్ర పురస్కారం

## శ్రీకాకుళం జిల్లాకు గర్వకారణం

**- అభినందించిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి (చైతన్యరథం): కీర్తి చక్ర అవార్డు గ్రహీత మేజర్ మళ్ల రాంగోపాల్ నాయుడికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు. దేశ రక్షణ బాధ్యతల్లో అత్యంత కీలకంగా ఉంటూ ఉగ్రవాదుల దాడి చేసిన సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మేజర్ రాంగోపాల్ నాయుడికి కీర్తి చక్ర అవార్డు దక్కడం అభినందనీయమని ప్రశంసించారు. దేశ రక్షణలో భాగంగా అరుదైన గౌరవం దక్కడం ఆనంద దాయకమన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామంలో జన్మించిన రాంగోపాల్ నాయుడుకు ఇంత గౌరవం దక్కడం జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.

# కోకో రైతులను ఆదుకుంటాం

- **కిలో రూ.500 ధరకు గింజలు కొనుగోలు**
- **పొగాకు రైతులకూ అండగా ఉంటాం**
- **ఇది రైతు పక్షపాత ప్రభుత్వం**
- **వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ**



ఏలూరు (చైతన్యరథం): రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాటలైతే విపరీతంగా చెప్పారు.. చేతలు మాత్రం శూన్యమని విమర్శించారు. రూ.3 వేల కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధి పెట్టామన్నారు. ఎంత ఖర్చు చేశారో చూస్తే సున్నా, ఒక్క పైసా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అందుకు సంబంధించి ఐదేళ్ళ రికార్డు మా దగ్గర ఉందని మంత్రి చెప్పారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు సరి కదా, కనీసం రైతులు, రైతు సంఘాలను కూడా కలవలేదన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశామన్నారు.

### రైతులకు ఇబ్బంది లేకుండా..

రాష్ట్రంలో నాలుగైదు పంటలకు ధరల్లో ఇబ్బంది వచ్చిందని, అయినా ప్రభుత్వం తనకు సంబంధ లేదని ఊరుకోలేదన్నారు. ఆరు నెలల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు దానిపైనే దృష్టి పెట్టారన్నారు. మిర్చి పంటకి ఇబ్బందులు వస్తే మిర్చి పండించిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో మాట్లాడి పరిష్కరించామన్నారు. మళ్లీ ఈ మధ్య కాలంలో ఏలూరుజిల్లాలో కోకో రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా ప్రకాశంజిల్లాలో (నల్లబర్లీ) పొగాకు రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా మామిడి పండించిన రైతులకు ఇబ్బందులు వచ్చాయని, వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. వీరు ఎప్పటికప్పుడు రాష్ట్రంలో ఏపంటలు వేస్తున్నారు.. ధరలు ఏ విధంగా ఉన్నాయనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించి రైతుకు ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గత రెండు మాసాల నుంచి జిల్లాలో కోకో ధర విషయంలో చాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. దీని నుండి తప్పించుకునేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదన్నారు. రెండు మూడు సార్లు సమావేశాలు పెట్టామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ సమావేశాలు పెట్టినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈదృష్ట్యా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతుల దగ్గరకే వచ్చి సమావేశం నిర్వహించి సుమారు 3 గంటలు వారితో చర్చించామన్నారు.

ఈ సంవత్సరానికి కోకో కొనుగోలుపై ఒక నిర్ణయం తీసు కున్నామని ఈ విషయంలో దాపరికం లేకుండా ఒక మధ్యస్థ ధర ఉండేలా కంపెనీలతో మాట్లాడామన్నారు. కంపెనీల వారు రూ. 450కి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ మరో రూ.50 ప్రభుత్వం భరించి సమస్యను పరిష్కరించిందన్నారు. కోకోను కిలో రూ.500కు కొనుగోలు చేయాలని ప్రస్తుతం రైతుల దగ్గర ఉన్న కోకో గింజలను అన్నింటిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశామన్నారు. రైతులకు ఎక్కువ ధర వచ్చేలా కంపెనీలతో మాట్లాడాలని సీఎం చెప్పారన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చాక్లెట్ల తయారీ ఉత్పత్తులు తగ్గాయని దీని మూలంగా కూడా కొంత సమస్య ఏర్పడిందన్నారు. అయినప్పటికీ శనివారం నుంచి రైతుల దగ్గర ఉన్న కోకో కూడా మొత్తం కంపెనీలు కొంటాయన్నారు. కంపెనీలు ఇచ్చే ధరలకు అదనంగా ప్రభుత్వం కొంత భరిస్తుందన్నారు. భవిష్యత్తులో కోకో పంట విషయంలో కూడా ఒక చట్టం తెచ్చే యోచనలో ఉన్నామని, అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న ధర వచ్చేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. కోకో పంట నాణ్యత విషయంలో రైతులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. కోకో అంతర పంట, రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు.

### పొగాకు రైతులనూ ఆదుకుంటాం

మరోపక్క నల్ల బర్లీ పొగాకులో చాలా ఇబ్బందులు ఉన్నాయని, ఎగుమతులు ఆగిపోయాయన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా రైతులు, కంపెనీలు, పొగాకు బోర్డును కూర్చోబెట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నల్లబర్లీ పొగాకు మొత్తంకొనాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ ఆధారంగా పంట వేసే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. రైతులు ఏ పంటకు ధర వస్తే అదే పంటను ఎక్కువగా వేస్తున్నారని, ఈ సందర్భంలో ధర పతనమైతే నష్టపోతున్నా రన్నారు. ధరలు రాలేదని, కౌలు పెరిగిందని రైతులు అధైర్యపడవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి హితవు పలికారు. ఈ ప్రభుత్వం మీదని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు తావులేకుండా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నద న్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

సమావేశంలో వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉధ్యానవన శాఖ కమీషనరు కె. శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సొంగా రోషన్ కుమార్, తదితరులు ఉన్నారు.

# లక్ష్యం మేరకు ప్రాజెక్టుల పనులు పూర్తి

- అధికారులకు జలవనరుల మంత్రి నిమ్మల ఆదేశం
- పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనులపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అద నపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని అధి కారులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజె క్ట్ పనులపురోగతిపై శు క్రవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్‌ల సీఈలు, ఎస్ఈలు, ఈఈ లు, నిర్మాణ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు వేగంగా జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తున్నాయని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

# మోసగాళ్లకు మోసగాడు జగన్‌రెడ్డి!

జగన్‌రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు అలవోకగా ప్రవహిస్తున్నాయి. రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించి పీడించి జనం చేతిలో చావుదెబ్బ తిన్న తరవాత కూడా జగన్‌రెడ్డిలో మార్పు లేదు. ప్రతిపక్ష హోదా సైతం దక్కనంతగా దారుణ పరాజయాన్ని చవిచూసినా ఆయనలో పిదపబుద్ధులు పోవడం లేదు. నిజాలు రాసే పత్రికలపై, చూపిస్తున్న మీడియా వ్యవస్థలపై జగన్‌రెడ్డి అదురూ బెదురూ లేకుండా అబద్ధాలు చెబుతూ విషం కక్కుతున్నారు. శ్రీకాకుళంనుంచి చిత్తూరు వరకూ వైసీపీని తన్ని తరిమేసినా.. పాతకాలూ మాతుకాలపట్ల ఏమాత్రం పశ్చాత్తాపం లేకుండా అబద్దాలతో సీఎం చంద్రబాబుపై విషంగక్కారు. మద్యం కుంభకోణంలో వస్తున్న బాగోతాలకు సమాధానం చెప్పలేక, తానూ ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితులు రావడంతో దిక్కుతోచక ఫ్రస్టేషన్‌తో చంద్రబాబుపై దిక్కుమాలిన ఆరోపణలు చేసి అక్కసు వెళ్ళకక్కాడు జగన్‌రెడ్డి. రెండు గంటలకుపైగా సాగిన మీడియా సమావేశంలో సీయం చంద్రబాబుపై జగన్ పసలేని, పనికిమాలిన ఆరోపణలు చేయడం విడ్డూరం. నిజంగా మద్యం ద్వారా దోపిడీ చెయ్యకపోతే వేల కోట్ల దోపిడీకి తెగబడిన జగన్‌రెడ్డి దొంగల ముఠా అందుకు సంబంధించిన కీలక ఆనవాళ్లు, ఆధారాలేవీ లభించకుండా పెద్ద ఎత్తున ఎందుకు ధ్వంసం చేశారు? 3.58 లక్షల జీబీల డేటా నాశనం చేసిన జగన్ మద్యం ముఠా, ఆ డేటా 375 కోట్ల పేజీలు, రికార్డులు, డాక్యుమెంట్లకు సమానమైన భారీ కుంభకోణంలో ఈస్థాయి డేటా విధ్వంసం చెయ్యడం బహుశా దేశ చరిత్రలో జరిగిందా? మద్యం కుంభకోణం ఆనవాళ్లు బయటపడకుండా 2019నుంచి 2024 ఎన్నికల ముందువరకూ కొనసాగిన విధ్వంసం ఫోరెన్సిక్ రికవరీకి కూడా వీల్లేకుండా చెరిపివేసి దర్యాప్తు ప్రక్రియకు ఎందుకు అడ్డంకులు సృష్టించారు? జగన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్స్ ఎందుకు స్వీకరించలేదు? కొన్ని డిస్టిలరీలకు మాత్రమే ఎక్కువ ఆర్డర్లు ఎందుకు ఇచ్చారు? పాపులర్ బ్రాండ్లు ఎందుకు మాయమయ్యాయి? కల్తీ మద్యం షాపుల్లో ఎందుకు అమ్మారు? తెలంగాణతోకన్నా ఏపీలో మద్యం కొనుగోలు ధర ఎక్కువ ఉండటానికి కారణమేమిటి? 'ఆటోమేటిక్‌గా మద్యం ఆర్డర్లను పెట్టే సాఫ్ట్‌వేర్ తీసేసి, మాన్యువల్ విధానం ఎందుకు తెచ్చారు? ఈ ప్రశ్నలకు జవాబు చెప్పకుండా తన హయాంలో మద్యం స్కామే జరగలేదని అబద్దాల డప్పు కొట్టువాడానికి సిగ్గు అనిపించడం లేదా జగన్ రెడ్డి?

## జే బ్రాండ్లను మద్యం ప్రియులకు అంట గట్టారు!

రెండు గంటలకుపైగా చెప్పిన అబద్ధం చెప్పకుండా అబద్దాలు చెప్పారు. సిరి క్లాసిక్ బ్లూ ఫైనెస్ట్ విస్కీ, గ్రేసన్స్ సిల్వర్ స్ట్రిప్స్, రాయల్ ప్యాలెస్ బ్రాందీ, ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ, గ్రేసన్స్ కింగ్స్‌వెల్ బ్రాందీ.. ఇలా ఊరూపేరులేని జే బ్రాండ్లను మద్యం ప్రియులకు అంటగట్టిన జగన్‌రెడ్డి.. నేడు మార్కెట్‌లో ఉన్న మద్యం బ్రాండ్ల ఫొటోలు చూపిస్తూ వాటిపై నానాయాగీ చేశారు. 2019నుంచి మార్కెట్‌లో ఉన్న గుడ్‌ఫ్రెండ్స్ మొదలు సుమో, కేరళ మాల్ట్, రాయల్ లాన్సర్ విస్కీ ఇలా అనేక బ్రాండ్ల ఫొటోలు చూపిస్తూ అవన్నీ ఊరూపేరు లేనివన్నట్లుగా పచ్చి అబద్ధాలు వల్లించారు. నిజానికి అవన్నీ ప్రముఖ కంపెనీల ఉత్పత్తులే. ప్రీమియం బ్రాండ్లతోపాటు ధర తక్కువ ఉండే లిక్కర్‌నూ అందుబాటులోకి తెచ్చాయి. మార్కెట్ వ్యూహంతోపాటు రూ.99కే మంచి మద్యం ఇవ్వాలి. అయితే మద్యం అమ్మకాలు తగ్గినా, పెరిగినా అసలు అమ్మిన మద్యం ఎవరిదనేది మాత్రం జగన్ ఎందుకు చెప్పలేదు. ఉదాహరణకు 2020-21లో అతి తక్కువగా 1.87కోట్ల కేసుల లిక్కర్, 0.57 కోట్ల కేసుల బీరు అమ్మారు. ఆ మద్యం విలువ రూ.17,948 కోట్లు. అంటే అందులో సుమారు రూ.4వేల కోట్లు ఉత్పత్తి వ్యయం ఉంటుంది. మరి రూ.4వేల కోట్లు ఏ కంపెనీలకు వెళ్లాయి? ఎంతసేపూ అమ్మకాలు తగ్గించామని చెప్పిన అబద్దాల జగన్, తన హయాంలో కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన బ్రాండ్ల గురించి ఎందుకు చెప్పలేదు. టీడీపీ హయాంలో లక్షల కేసులు అమ్మకాలున్న ఆఫీసర్స్ చాయిస్, మెక్‌డోవెల్స్, హెచ్.డి.హెవెన్స్ డోర్ విస్కీ, ఇంపీరియల్ బ్లూ, 999 పవర్‌స్టార్ ఫైన్ విస్కీ బ్రాండ్లు జగన్‌రెడ్డి హయాంలో అడ్రస్ లేకుండా ఎందుకు పోయాయి. కానీ సిరి క్లాసిక్ బ్లూ ఫైనెస్ట్ విస్కీ, గ్రేసన్స్ సిల్వర్ స్ట్రిప్స్, రాయల్ ప్యాలెస్ బ్రాందీ, ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ, గ్రేసన్స్ కింగ్స్‌వెల్ బ్రాందీ అనూహ్యంగా ఎందుకు తెరపైకి వచ్చాయి? ఈ ఐదు కంపెనీలు కలిపి ఒక్క 2023-24లో 78 లక్షల కేసులు అమ్మాయి. 2018-19లో ఈ ఐదు కంపెనీలు కలిపి రాష్ట్రంలో అమ్మింది సున్నా. మరి ఈ కంపెనీల గురించి జగన్‌రెడ్డి ఎందుకు చెప్పలేదు?

## అమ్మకాలు తగ్గించాం.. ఆదాయం పెంచామని అబద్దాలు

మద్య నిషేధం చేయకపోగా షాక్ కొట్టేలా ధరలు పెంచుతామని చెప్పి 100శాతం ధరలు పెంచారు. దీనివల్ల 2020-21లో 1.87 కోట్ల కేసుల లిక్కర్, 57 లక్షల కేసుల బీరు అమ్మారు. దాంతో ఆదాయం తగ్గింది. అప్పుడు మళ్లీ అధికారులను పిలిపించి జగన్ ఆ తర్వాత ధరలు తగ్గించారు. ఆ తర్వాత ఏడాది 1.87 కోట్ల కేసుల లిక్కర్, 82 లక్షల కేసుల బీరు, 2023-24లో ఏకంగా 3.32 కోట్ల కేసుల లిక్కర్, 1.12 కోట్ల కేసుల బీరు అమ్మారు. మరి నాలుగేళ్లలో అమ్మకాలు ఇంతలా ఎలా పెరిగాయి? తగ్గించిన ధరలు ఎందుకు కొనసాగించలేదు? మరి ఆ విషయాన్ని మీడియా సమావేశంలో జగన్ ఎందుకు ప్రస్తావించలేదు? లాభాపేక్ష లేకుండా మద్యం అమ్మకాలను చేపట్టామని, ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులు ఇస్తేనే లంచాలు ఇస్తారని, ప్రభుత్వం అమ్మితే లంచాలు ఎక్కడుంటాయని ప్రశ్నించారు. కానీ వ్యాపారంలో అసలు మాయను బయటపెట్టలేదు. ప్రైవేటు వ్యక్తుల చేతిలో మద్యం షాపులుంటే వారు వ్యాపార కోణంలోనే ఆలోచిస్తారు. ఏ బ్రాండ్లు అమ్ముడుపోతే వాటినే ప్రభుత్వం నుంచి కొంటారు. అందువల్లే వైసీపీ ప్రభుత్వ మద్యం షాపులు తీసుకొచ్చింది. అందులో పనిచేసే సిబ్బంది ప్రభుత్వం చెప్పినట్లే చేశారు. వినియోగదారులు అడిగింది కాకుండా పైనుంచి ఆదేశించినవే అమ్మారు. పైస్థాయిలో ఏ బ్రాండ్లు అమ్మమంటే వాటినే ఇండెంట్ పెట్టి షాపుల్లో విక్రయించేలా చేశారు. అసలు ఏ బ్రాండ్ అమ్మాలనేది తాడేపల్లి ప్యాలెస్ నిర్ణయించిన తర్వాత ఇక అది ప్రభుత్వ షాపు, ప్రైవేటు వ్యక్తులను చంద్రబాబు మేనేజ్ చేసి ఇండెంట్లు పెట్టిస్తున్నారని, గతంలో పెట్టించారని జగన్ ఆరోపించారు. మరి ప్రైవేటు వ్యక్తులను బాబు మేనేజ్ చేయగలిగితే, ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్న ప్రభుత్వ షాపులను సీఎంగా జగన్ మేనేజ్ చేయలేరా? అమ్మకాలు ప్రభుత్వం చేతిలో ఉంటే ఏంచేయలేమని, ప్రైవేటులో అయితే ఏదైనా చేయొచ్చని, తన కింద పనిచేసిన వారు తన మాట వినలేదు అన్నట్టుగా చెప్పుకొచ్చారు. అంతే కాదు మద్యం కంపెనీలకు జగన్ చెబుతున్న డిస్టిలరీలు లాభాలు తగ్గించారనేది పచ్చి అబద్ధం. ఎందుకంటే వారికిచ్చే మొత్తం పెంచారు కాబట్టే ఆ అదనంగా పెంచింది ముడుపుల రూపంలో వెళ్లింది. అయితే ప్రస్తుత బ్రాండ్‌కు అప్పటికప్పుడు ధరలు పెంచలేరు కాబట్టి సిమిలర్ సౌండింగ్ బ్రాండ్స్ పేరుతో కొత్తవాటిని సృష్టించారు. ఒక బ్రాండ్ ధరను ఎలా పెంచారంటే మాన్సన్ హౌస్ ఫ్రెంచ్ బ్రాందీని. మాన్సన్ హౌస్ సుపీరియర్ బ్రాందీగా కొత్త పేరుతో తీసుకొచ్చారు. వాస్తవానికి రెండు బ్రాండ్లు ఒకే కంపెనీవి. కొత్తగా వచ్చిన సుపీరియర్ బ్రాందీకి ఇచ్చే రేటును ప్రభుత్వం పెంచేసింది. తెలంగాణతో పోలిస్తే రూ.600 అదనంగా చెల్లించింది. అయితే వినియోగదారులకు మాత్రం మాన్సన్‌హౌస్ అనేది మాత్రమే పెద్దగా కనిపిస్తుంది. సుపీరియర్ అనేది కనిపించీ కనిపించకుండా చిన్నగా ఉంటుంది. కేసు రూ.1,300గా ఉన్న బ్రాండ్ ధరను రూ.1,697గా, రూ.696 ఉంటే దానిని రూ.1,009గా ఇలా పేరు మార్చి అదే బ్రాండ్‌కు ధర పెంచారు. అలా పెంచిన మొత్తం తిరిగి తాడేపల్లి ప్యాలెస్‌కు ముడుపుల రూపంలో చేరింది నిజం కాదా జగన్ రెడ్డి?

## కీలక ఆనవాళ్లు, ఆధారాలేవీ లభించకుండా పెద్దఎత్తున ధ్వంసం

నిజంగా లిక్కర్ కుంభకోణంలో ప్రధాన సూత్రధారి రాజ్ కసిరెడ్డే. ఏ కంపెనీకి ఆర్డర్లు ఇవ్వాలి? ఏ షాపుల్లో ఏరోజు ఏ బ్రాండ్లు అమ్మాలి? అనేది నిర్ణయించింది ఆయనే. కంపెనీలకు బిల్లులు చెల్లించిన వెంటనే హైదరాబాద్ కేంద్రంగా ముడుపులు తీసుకుంది కసిరెడ్డి మనుషులే. మద్యం కుంభకోణంలో ఆయనది అత్యంత కీలక పాత్ర. ఇప్పటికే సిట్ విచారణలో అనేక అంశాలు వెలుగులోకొచ్చాయి.

అయినా రాజ్ కసిరెడ్డి ఒక మంచి వ్యక్తి అని, అసలు ఆయనకు మద్యం అంటేనే ఎరుగడు అన్న విధంగా మద్యం దొంగల ముఠాదారుడు కసిరెడ్డికి కితాబు ఇచ్చారు జగన్‌రెడ్డి. ఇక ఎస్పీవై, ఇతర డిస్టిలరీల ద్వారా పిచ్చి బ్రాండ్లు ఉత్పత్తి చేయించి లాభం పొందినట్లు ఆరోపణలున్న ఎంపీ మిథున్‌రెడ్డికి కూడా ఏ పాపం తెలియదని, మద్యం కుంభకోణం వాస్తవమేనని అంగీకరించిన విజయసాయిరెడ్డి చంద్రబాబుకు లొంగిపోయారంటూ జగన్‌రెడ్డి ఇష్టానుసారం అబద్దాలు చెప్పారు. రూ.వేల కోట్ల దోపిడీకి తెగబడిన జగన్‌రెడ్డి దొంగల ముఠా అందుకు సంబంధించిన కీలక ఆనవాళ్లు, ఆధారాలేవీ లభించకుండా పెద్దఎత్తున ధ్వంసం చేశారు. ఆ మొత్తం రికార్డులు లభ్యమై ఉంటే మరిన్ని మూలాలు వెలుగులోకి వచ్చేవి. 2019నుంచి 2024 ఎన్నికల వరకు ఎప్పటికప్పుడు వ్యవస్థీకృతంగా ఈ డేటా ధ్వంసం చేశారు. ఇదంతా వివిధ కంపెనీలకు సంబంధించి మద్యం ఉత్పత్తి, సరఫరా, ఎగుమతులు, పన్నురహిత కొనుగోళ్లు, ఎక్సైజ్ మినహాయింపులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమాచారమే. ఏపీఎస్ బీసీఎల్ నిర్వహించిన ఆడిట్ ట్రయల్స్, సిట్, సీఐడీ చేసిన తనిఖీల్లో ఈ రికార్డుల ధ్వంసం విషయం వెలుగులోకి వచ్చింది. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తేనే ఈ కుంభకోణంలో రూ.వేల కోట్లు కొల్లగొట్టినట్లు తేలింది. ధ్వంసమైన డేటా, రికార్డులు కూడా దొరికిఉంటే ఈ నేరపూరిత కుట్రలో జగన్ ప్రభుత్వ పెద్దలు, వారి సంబంధీకులతో కూడిన ముఠా సభ్యులు, ఏపీఎస్బీసీఎల్ అధికారులు, పలు మద్యం కంపెనీల ప్రతినిధులు, విదేశీ సాఫ్ట్‌వేర్ నిపుణులు కొందరు భాగస్వాములుగా ఉన్నట్లు తేలింది. తాను చేస్తున్నది భారీ ఆర్థిక కుంభకోణమని, భవిష్యత్తులో రాష్ట్రంలో రాజకీయ అధికారం మారితే తమకు మూడుద్దని జగన్ ముఠా ముందే ఊహించింది. కుంభకోణం మొదలైన 2019నుంచే డిజిటల్ ఆధారాల ధ్వంసాన్ని మొదలుపెట్టింది. మద్యం కంపెనీల ద్వారా డబ్బు కొల్లగొట్టేందుకు వీలుగా జగన్‌ముఠా తొలుత పెద్దఎత్తున డొల్ల కంపెనీలను ఏర్పాటు చేసింది.

వాటి ద్వారా నిధుల మళ్లింపు, తప్పుడు ఇన్వాయిస్‌లు సృష్టించింది. వాటి ఆర్థిక లావాదేవీల ఆనవాళ్లు, ఆధారాలేవీ లేకుండా చేసేందుకు అంతర్గత సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ అయిన ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్ఏపీ వంటి వాటిని వ్యవస్థీకృతంగా మ్యానిపులేట్ చేశారు. ఈ కుంభకోణంతో ప్రమేయమున్న మద్యం కంపెనీల మార్కెటింగ్ హెడ్ల సమన్వయంతో ఈ ఆధారాలను ధ్వంసం చేసే కుట్ర కొనసాగింది. ఎంతటి క్లిష్టమైన నేరాన్ని ఛేదించాలన్నా డిజిటల్ ఆధారాలే ఇప్పుడు అత్యంత కీలకం. అందులోనూ ఆర్థిక కుంభకోణాల్ని వెలికి తీయాలంటే అవి మరింత ముఖ్యం. వాటి రికవరీకి కూడా అవకాశం లేకుండా చేశారంటేనే జగన్ ముఠా బరితెగించి తమ నేరం ఉనికి బయటకు రాకుండా ఉండేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని జాగ్రత్తలు తీసుకొన్నారు. ఈ ఆధారాల ధ్వంసం వల్ల దర్యాప్తు ప్రక్రియకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఈ ఆధారాల ధ్వంసం వెనక ఎవరున్నారనే దానిపై ఇప్పుడు తేల్చాల్సి వుంది. మద్యం స్కామ్ జరగకపోతే పైన అడిగిన ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి!

– నీరుకొండ ప్రసాద్

# చరిత్రలో నిలిచేలా కడప మహానాడు

**ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా - కడప జిల్లాపై ప్రత్యేక దృష్టి - అన్ని నియోజకవర్గాల నుంచీ భారీగా జనసమీకరణకు కార్యాచరణ**





కడప (చైతన్యరథం): కడప గడ్డపై మొదటి సారిగా జరుగుతున్న టీడీపీ మహానాడును చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు పార్టీ నేతలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శుక్రవారం మహానాడు వేదికను పలు మార్లు సందర్శించి, ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించారు. వేదిక నిర్మా ణం, వసతులు, భద్రత, రవాణా, పార్కింగ్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు, ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన వివిధ కమిటీల సభ్యులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా కడప జిల్లాపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు మహానాడుకు హాజరయ్యేలా పక్కా కార్యాచరణ రూపొందించారు. ఆయా నియోజకవ ర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతో సమావేశమై, స్థానిక పరిస్థితులపై చర్చించి వారికి స్పష్టమైన బాధ్యతలు అప్పగిస్తూ కమిటీల వారీగా సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ప్రతీ కార్యకర్త కు ఇది గర్వకారణమైన మహానాడు కావాలి.. ఎలాం టి అసౌకర్యాలు లేకుండా ప్రతి చిన్న అంశం మీద దృష్టి పెట్టాలని పార్టీ నేతలు, వివిధ కమిటీల సభ్యులను పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు. పల్లా శ్రీనివాసరావుతో పాటు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు రెడ్డప్పగారి మాధవి రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పోలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, బద్వేల్ ఇన్‌చార్జి రేతీష్, తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. వేదికలు, భద్రత, బస, పార్కింగ్, డిజిటల్ సదుపాయాలు వంటి అంశాలను దగ్గరుండి పరిశీలించి, మిగిలిన పనులు తక్షణమే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# 2029లో వైసీపీకి అంత్యక్రియలే



- టీడీపీలో కొనసాగుతున్న ఎన్టీఆర్ బ్రాండ్
- దేశానికే దిక్సూచిగా చంద్రబాబు నాయుడి విజన్
- అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం విషయంలో తాత, తండ్రికి దీటుగా లోకేష్
- మూడు తరాలతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది
- పెద్దాయన ఎన్టీఆర్‌ను భారతరత్నతో గౌరవించాలి
- నెల్లూరు మహానాడులో సోమిరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): మద్యం కుంభకోణంలో నిండా మునిగిన జగన్ రెడ్డి దిక్కుతోచని స్థితిలో అబద్ధాలను నమ్ముకుని పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో శుక్రవారం నిర్వహించిన టీడీపీ జిల్లా మహానాడులో సోమిరెడ్డి మాట్లా డుతూ ప్రజాతీర్పు వెల్లడయిన జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా జరుపుతామని జగన్ రెడ్డి ప్రకటించటం హాస్యాస్పదమన్నారు. 2029లో జగన్ పార్టీకి అంత్యక్రియలు జరిపేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు.

**మహానాడు అంటేనే నూతనోత్సాహం**

మహానాడు అంటేనే తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం వస్తుందన్నారు. ఆ రోజుల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన మహానాడులో నాంపల్లి నుంచి నిజాం గ్రౌండ్స్ వరకు ర్యాలీగా నడిచివెళ్లిన రోజులు ఎప్పటికీ గుర్తుంటాయన్నా రు. పెద్దాయన ఎన్టీఆర్ ఆశీస్సులతో దూబగుంట రోశమ్మ బాటలో సారా వ్యతిరేక ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా పాల్గొన్నాం..అఖిలపక్ష సారా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించాను. ఉమ్మడి ఏపీలోని 22 జిల్లాల్లో సారా వేలం పాటలు నిర్వహిస్తే, ఒక్క నెల్లూరు జిల్లాలో మాత్రం వేలం జరగకుండా విజయవంతంగా అడ్డుకున్నాం. నెల్లూరు మహిళల పోరాట పటిమ చూసిన ఎన్టీఆర్ వీఆర్సీ మైదానంలో నిర్వహించిన సభ సందర్భంగా సారా నిషేదంతో పాటు సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని మాటిచ్చి నిలబెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీలో మొదటి నుంచి ఎన్టీఆర్ బ్రాండ్ కొనసాగుతూనే ఉంది.

**అభివృద్ధి అంటే గుర్తొచ్చేది చంద్రబాబే**

ఇక విజన్, హైటెక్ సిటీ, ఐటీ, అభివృద్ధి, పరిశ్రమలు అంటేనే నారా చంద్రబాబు నాయుడు గుర్తుకొస్తారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు ఐటీ అభివృద్ధి విషయంలో చంద్రబాబుని ఫాలో అయ్యానని ప్రధాని నరేంద్రమోదీ చెప్పడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. ఇప్పుడు మూడో తరంలో యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో పనిచేసే అవకాశం కూడా మాకు దక్కింది. పాకిస్థాన్‌తో ఇటీవల నెలకొన్న యుద్ధపరిస్థితు ల్లోనూ నారా లోకేష్ కుటుంబానికి నరేంద్ర మోదీ రెండు గంటల పాటు ఆథిత్యమివ్వడం గొప్ప విషయం. లోకేష్‌లోని నాయకత్వ లక్షణాలు, పోరాటపటిమ, అభివృద్ధి కోసం పడుతున్న తపనను మోదీ గుర్తించారని సోమిరెడ్డి అన్నారు.

**అడ్డంగా దొరికి అబద్ధాలు**

జగన్ రెడ్డి పాలన సాగిన ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైపోయింది. గతంలో రూ.60 కోట్ల బోఫోర్స్ కుంభకోణంతో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు కోల్పోయింది. రూ.150 కోట్ల లిక్కర్ స్కామ్‌తో ఢిల్లీ సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీలు, ముఖ్య నాయకులు జైళ్లలో మగ్గిపోయారు. ఏపీలో వైసీపీ హయాంలో రూ.3200 కోట్ల మద్యం స్కామ్ జరిగిందని సిట్ పక్కా ఆధారాలతో తేల్చింది. అధికారిక విక్రయాలతో రూ.3200 కోట్ల అవినీతి జరిగితే, అనధికారికంగా జరిపిన విక్రయాల రూపంలో రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగింది. మద్యం స్కామ్‌లో అడ్డంగా బుక్కయిపోయిన పరిస్థితుల్లో మన గురించి జగన్ రెడ్డి విమర్శలు చేయడం విడ్డూరం. ఉర్సా కంపెనీకి విశాఖలో 50 ఎకరాలను 90 పైసల చొప్పున ఇడ్లీ, వడ కంటే తక్కువకు ఇచ్చారని పచ్చి అబద్ధాలు చెప్పాడు. ఆ కంపెనీకి 56.30 ఎకరాలకు ఎకరా రూ.50 లక్షల చొప్పున, 3.50 ఎకరాలను ఎకరా రూ.కోటి చొప్పున కేటాయించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక కంపెనీలకు ఉచితంగా భూకేటాయింపులు చేశారు. ఉద్యోగ, ఉపాధి, పరిశ్రమలు, పెట్టుబ డులను దృష్టిలో ఉంచుకుని పారిశ్రామికవేత్తలను పిలిచి ఉచితంగా భూములిచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రూ.కోటి, రూ.50 లక్షల చొప్పున భూములు కేటాయిస్తే సీఎంగా పనిచేసి వ్యక్తి ఇడ్లీ, వడలతో పోల్చి అసత్య ప్రచారాలు చేయడం దురదృష్టకరం. ఉర్సా కంపెనీకి ఎకరా రూ.1కి ఇచ్చివుంటే నేను సర్వేపల్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, జగన్ రెడ్డిని పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని సవాల్ విసిరితే అటు నుంచి సమాధానం లేదు. ఈ రోజు దేశంలోని ఏ మద్యం కంపెనీ అయినా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే అవకాశం ఏపీలో ఉంది. గతంలో పరిస్థితి ఏంటి...వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడి విక్రయించిన నాసిరకమైన మందు తాగి ఎందరో ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది అనారోగ్యం పాలయ్యారు. అరాచకాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి ఈ రోజు గంటల తరబడి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని సోమిరెడ్డి మండిపడ్డారు.

**స్థానిక ఎన్నికల్లో ఘన విజయం..**

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రాబోతున్నాయి. వైసీపీ హయాంలో మాదిరిగా అరాచకాలు చేయబోం. జనంలో ఉంటూ, జనం కోసం పనిచేస్తూ స్థానిక సంస్థల్లో ఘనవిజయం సాధిద్దాం. 2029 ఎన్నికల్లో తిరిగి ఘన విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడిని మరో సారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదిద్దాం. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని తపించిన పెద్దాయన ఎన్టీఆర్‌ను భారతరత్నతో గౌరవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సోమిరెడ్డి అన్నారు.

# టీడీపీకి పునాది కార్యకర్తలే

- వారివల్లే 43 ఏళ్లుగా ఆటుపోట్లు తట్టుకుని ఎగురుతున్న పసుపు జెండా
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- వైసీపీ హయాంలోనే పొగాకు రైతులకు అన్యాయం
- ప్రకాశం జిల్లా మహానాడులో మంత్రి డోలా



ఒంగోలు (చైతన్యరథం): కార్యకర్తల త్యాగం, కష్టం వల్లే 43 ఏళ్ల నుంచి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా టీడీపీ జెండా ఎగురుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రకాశం జిల్లా టీడీపీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అండగా ఉంటారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పింఛన్ రూ 4 వేలకు పెంచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశాం. ఈ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. జూన్ లో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. జగన్‌లాగా ప్రజలను మోసం చేయం, అన్ని హామీలు అమలు చేస్తాం. 5 ఏళ్ల వైసీపీ పాలనలో పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. పొగాకు రైతులకు ఎప్పుడూ అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమే. 2016లో పొగాకు ధరలు పడిపోయిన సమయంలో నాడు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో స్వయంగా పర్యటించారు. కేంద్రంతో మాట్లాడి మద్దతు ధర కల్పించారు. కేంద్రం క్వింటాకు రూ. 1500 ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.500 కలిపి నాడు రూ.2000 ఇచ్చాం. పొగాకు రైతుల సమస్యలపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు ఒక కమిటీని నియమించారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# యథావిధిగా డీఎస్సీ

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ నిర్వహణకు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ అరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.

## వివిధ శాఖల సమన్వయంతో

# సీజనల్ వ్యాధుల నియంత్రణ

- రానున్న వర్షాకాలంలో డ్రోన్లు, యాప్‌ల ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలి
- అధికారులు, సిబ్బంది ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాలి
- అలసత్వాన్ని సహించేది లేదు
- కోవిడ్ పై ఆందోళన అనవసరం- జాగ్రత్తలు చాలు
- అధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్



అమరావతి (చైతన్యరథం): కొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో, సమర్ధవంతంగా కృషి చేయాలని అధికారులను ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అపరిశుభ్రత, కలుషిత నీరు, దోమ కాటు ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధుల వల్ల ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు.

వర్షాకాలపు వ్యాధులు,- కొన్ని చోట్ల వెల్లడవుతున్న కొవిడ్ సంక్రమణలకు సంబంధించి శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ రెండున్నర గంటలు సమీక్ష చేశారు.

### ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం

డ్రోన్లు, మస్కటీర్ వంటి యాప్‌లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలితాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి సత్యకుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనాలను చిమ్మటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కటీర్ యాప్‌ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

### సమష్టి పోరాటం అవసరం

అపరిశుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వల్ల సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలన్నారు.

### రియాక్టివ్ గా కాదు...ప్రోయాక్టివ్‌గా ఉండాలి

వ్యాధులొచ్చాక చూసుకుందాములే అన్న రియాక్టివ్ ధోరణితో కాక ఆయా వ్యాధుల నివారణ దిశగా మున్ముందు చర్యలతో సీజనల్ వ్యాధుల్ని అరికట్టే దిశగా ప్రోయాక్టివ్ దృక్పథంతో పైనుంచి కింది దాకా ప్రజారోగ్య శాఖ అధికారులు పనిచేయాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్నీ సహించబోమని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులు తరచుగా క్షేత్ర పర్యటనలు చేసి సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, నివారణ చర్యలపై దృష్టి పెట్టాలన్నారు.

### కేసుల వివరాల్ని తక్కువ చేసి చూపొద్దు

గత ప్రభుత్వ హయాంలో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులకు సంబంధించి వాస్తవ సమాచారాన్ని కప్పిపెట్టి ఆయా వ్యాధుల్ని నివారించడంలో సఫలీకృతమయ్యామని చెప్పుకునే ప్రయత్నం చేశారని మంత్రి సత్యకుమార్ తప్పుబట్టారు. ఇలాంటి అవాస్తవాలతో ఆయా వ్యాధులపై తగిన పోరాటం చేయలేమని, వాస్తవ నివేదికల ఆధారంగానే ప్రభావవంతమైన చర్యలు చేపట్టగలమని...కనుక క్షేత్ర స్థాయి నుంచి ఆయా వ్యాధుల సంక్రమణపై వాస్తవ సమాచారాన్ని నివేదించాలని మంత్రి ఆదేశించారు.

### కరోనాపై ఆందోళన వద్దు-జాగ్రత్త చాలు

రాష్ట్రంలో గురువారం విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులతో చర్చించారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డి. వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి, తదితరులు సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలక పాత్ర

- కల్పితాలు కాకుండా వాస్తవాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఒకరి మెప్పుకోసం తప్పుడు వార్తలు ప్రచురించడం సరికాదు
- జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ఒంగోలు (చైతన్యరథం): ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలక పాత్ర అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రకాశం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభకి మంత్రి డోలా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తోంది. మీడియా కల్పితాలు, కట్టుకథలు కాకుండా వాస్తవాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఒకరి మెప్పుకోసం తప్పుడు వార్తలు ప్రచురించడం సరికాదు. వ్యక్తుల్ని, వ్యవస్థల్ని టార్గెట్‌గా చేసి తప్పుడు వార్తలు ప్రచురించడం సమాజానికి మంచిది కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు, పత్రికలు, చానళ్లు ఎవరైనా సరే విమర్శల్ని సద్విమర్శలుగా స్వీకరించాలి. అకారణంగా మీడియా ప్రతినిధులపై దాడి జరిగితే యావత్ సమాజం మొత్తం మీకు అండగా ఉంటుంది. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది, జర్నలిస్టుల మేలు చేసే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఎప్పుడూ ముందుంటారని మంత్రి డోలా స్పష్టం చేశారు.

## రైతుల మేలుకు కలిసి పనిచేస్తాం

- తెలుగు రాష్ట్రాల పౌరసరఫరాల మంత్రుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్




హైదరాబాద్ (చైతన్యరథం): రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సమష్టిగా రైతుల ప్రయో జనాల కోసం కృషి చేస్తాయని ఏపీ పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలి పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం శుక్రవారం హైదరా బాద్ ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ (ఏపీఎస్‌సీఎస్‌సీఎల్) భవనంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చలు జరగాయి. విభజన ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ భవనం ఏపీఎస్‌ఎస్‌సీ ఎల్‌కు కేటాయించారు. ప్రస్తుతం ఈ భవనంలోని 2,3,4,5 అంతస్తులను తెలంగాణ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ (టీజీఎస్‌సీఎస్‌సీఎల్)కు అద్దెకు ఇచ్చేందు&ఉ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగా, ఈ అద్దె ఒప్పందంపై ఇరుపార్టీల మధ్య ఈ సమావేళంలో సంతకాలు జరిగాయి.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజ నాల కోసమే రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. బియ్యం ఎగుమతులను ప్రోత్సాహించి రైతులకు నష్టం లేకుండా చూస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దీపం-2 పథకం కింద ఒక కోటి పది లక్షల లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. సమావేశం చర్చించిన విషయాలు ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడతాయని భావిస్తున్నామన్నారు. ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లి రైతులకు మరింత మేలు చేకూరుస్తామన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారంతో పౌర సరఫరాల వ్యవస్థను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## రాజ్ కసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ రాజ్ కసిరెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు ఇస్తూ కసిరెడ్డి వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. తన కొడుకు అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించడం లేదంటూ కసిరెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఇప్పటికే కస్టడీలో ఉన్నందున బెయిల్ కోసం సంబంధిత కోర్టును ఆశ్రయించాలని సూచించింది. తన కుమారుడి అరెస్టు సమయంలో నిబంధనలు పాటించలేదని ఉపేంద్రరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. మరోవైపు తన అరెస్టు అక్రమమని రాజ్ కసిరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. పక్క రాష్ట్రంలో ఉంటే అరెస్టు చేసే అధికారం ఏపీ సీఐడీకి లేదని అందులో పేర్కొన్నారు. రెండు పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ పార్దీవాలా ధర్మాసనం.. ఈ నెల 19న తీర్పును రిజర్వ్ చేసింది. వాటిని కొట్టివేస్తున్నట్లు తాజాగా శుక్రవారం తీర్పు వెలువరించింది.

## సజ్జల భార్గవ్‌కు సుప్రీంలో చుక్కెదురు

న్యూఢిల్లీ: వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించిన కేసుల్లో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్ట్ నుంచి 2 వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఆ లోపు ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సజ్జల భార్గవరెడ్డిపై జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపైనా తీవ్ర అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా? ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? సామాజిక మాధ్యమాల దుర్వినియోగం భరించరాని స్థాయికి వెళ్లింది. ఇలాంటి కేసుల్లో బెయిల్ సులభంగా వస్తే ప్రతి ఒక్కరూ రెచ్చిపోతారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, ఇక్కడ రాజకీయాలు అప్రస్తుతం అని ధర్మాసనం పేర్కొంది. ఎవరు తప్పు చేసినా వ్యవస్థ చర్యలు తీసుకోవడం తథ్యమని స్పష్టం చేసింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



పోలాకి (చైతన్యరథం): వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి అందజేశారు. తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న చల్లబందికి చెందిన నిమ్మాడ శైలజ చికిత్స నిమిత్తం రూ.3,69,246, సొండిపేటకు చెందిన సేనాపతి ప్రభావతికి రూ.60 వేలు, జలుమూరు మండలం చల్లవానిపేటకి చెందిన దుంగ రత్నాలు మోకాళ్ళ చికిత్సకు రూ.1.25 లక్షలు, తిలారు ఆర్ఎస్‌కి చెందిన పొట్నూరు అనంతరావు కిడ్నీ వ్యాధి చికిత్స కోసం రూ.1.57 లక్షల చెక్కులను అందించారు. కార్యక్రమంలో చల్లవానిపేట సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు, టీడీపీ నేతలు బైరి భాస్కరరావు, తర్ర లక్ష్మీనారాయణ, అర్జాల విష్ణు, తవిటమ్మ, దుంగ స్వామిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

●రామన్నపాలెం గ్రామంలోని అధికారులతో పర్యటించిన ఎమ్మెల్యే



చింతలపూడి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లె వెలుగు – స్వర్ణ గ్రామం పథకంలో భాగంగా గ్రామాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా పల్లె నిద్ర కార్యక్రమం చింతలపూడి నియోజకవర్గం కామవరపు కోట మండలం రామన్నపాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పల్లె నిద్ర కార్యక్రమాన్ని ప్రజలతో కూటమి నాయకులతో కలిసి నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు అనంతరం.గ్రామంలో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అందరు సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు మండల నాయకులు,అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): జిల్లాలోని వివిధ మండలాల్లో అనారోగ్యంతో బాధపడుతూ దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న బాధితులకు ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆర్థిక సాయం చేశారు. సీఎం సహాయనిధి నుంచి 15 మందికి రూ.14,08,373 విలువైన చెక్కులను శుక్రవారం తన కార్యాలయంలో మంత్రి అందించారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తి సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి : ఎమ్మెల్యే అదితి

విజయనగరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ఉద్యోగులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో శుక్రవారం తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజయనగరం నగరపాలక సంస్థ, పంచాయతీల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. తెదేపా నాయకులు బొద్దుల నర్సింగరావు, గంట పోలినాయుడు, ప్రసాదుల ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# మంజూరైన ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

విజయనగరం (చైతన్యరథం): గృహనిర్మాణ పథకాల కింద గతంలో మంజూరైన ఇళ్లు నేటికీ పూర్తిచేయని లబ్ధిదారులంతా వెంటనే పూర్తిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ వెంకటరమణ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు సహాయాన్ని వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో గృహనిర్మాణాల పురోగతిని తెలుసుకునేందుకు శుక్రవారం ఆయన పలు మండలాల్లో పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. ఆయన వెంట గృహనిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి.మురళీమోహన్ ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత అంశాలపై, డ్రైనేజ్ మరియు వివిధ సమస్యలపై, రీ సర్వే లో ఇబ్బందులకు సంబంధిత అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలపై పూర్తి స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు.



# విజయనగరంలో కొనసాగుతున్న ఉగ్ర లింకుపై దర్యాప్తు





విజయనగరం ఉగ్ర లింకుల కేసులో దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోంది. ఉగ్ర లింకులతో సంబంధాలున్న సిరాజ్, సమీర్‌లను వారం రోజుల కస్టడీకి కోర్టు అనుమతి ఇవ్వడంతో పోలీసులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. సిరాజ్, సమీర్‌లను విశాఖ సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. నిన్న (గురువారం) రాత్రి 10:30 నిమిషాలకు విజయనగరం పోలీసులకు సిరాజ్, సమీర్ల పోలీస్ కస్టడీ అనుమతుల పేపర్స్ అందడంతో శుక్రవారం ఉదయాన్నే సెంట్రల్ జైలుకు విజయనగరం పోలీసులు చేరుకున్నారు. ఈ కేసులో ఏ1 సిరాజ్, ఏ2 సమీర్‌లను రహస్య ప్రదేశంలో విచారించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. రెండు వాహనాల్లో విశాఖ సెంట్రల్ జైలుకు వచ్చారు విజయనగరం పోలీసులు. సిరాజ్, సమీర్లను సెంట్రల్ జైలు నుంచి పోలీసులు కస్టడీకి తీసుకున్న వెంటనే ఎన్ఐఏ విచారం చేపట్టనుంది. మరోవైపు యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరం చేరుకుంది. ఉగ్ర కుట్రలకు సంబంధించి పలు అంశాలపై ఎన్ఐఏ బృందాలు సమగ్రంగా పరిశీలన చేస్తున్నాయి. ఉగ్రలింకుల కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న సిరాజ్, సమీర్‌లను పోలీస్ కస్టడీకి ఇస్తూ నిన్న (గురువారం) విజయనగరం కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విజయనగరం పోలీసులు.. విశాఖ సెంట్రల్ జైలులో ఉన్న ఏ1, ఏ2 సిరాజ్, సమీర్‌లను కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. వీరిరువురినీ పోలీసు కస్టడీలోకి తీసుకున్న వెంటనే సమగ్రమైన సమాచారం వస్తుందని పోలీసులు భావిస్తున్నారు. వీరు పేలుళ్లకు ఎక్కడెక్కడ కుట్ర పన్నారు, వీళ్ల ఆర్థిక మూలాలు ఏంటి, ఎవరెవరితో వీరికి లింకులు ఉన్నాయి, వీరువురువురూ కాకుండా విజయనగరం, హైదరాబాద్‌లో ఇంకా ఎవరైనా ఉన్నారా, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు సిగ్నల్ యాప్ ద్వారా ఏ విధమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారన్న ప్రాథమిక సమాచారం ఇప్పటికే ఎన్ఐఏ, తెలంగాణ నిఘా వర్గాల వద్ద ఉంది. అయినప్పటికీ వీరిరువురి నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని.. సిరాజ్, సమీర్‌లను పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. రెండు రోజులు పాటు వాదనలు జరుగగా.. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు సిరాజ్, సమీర్‌లను ఏడు రోజుల పాటు కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఈ ఏడురోజుల్లో నిందితులకు థర్డ్ డిగ్రీ ఉపయోగించవద్దని కోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తు ముగిసిన తర్వాత కోర్టులో హాజరుపరిచి, వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం సెంట్రల్ జైలుకు అప్పగించాలని కోర్టు స్పష్టం చేసింది. ఇక సిరాజ్, సమీర్ పోలీసు కస్టడీకి వచ్చిన తర్వాత పూర్తి సమాచారం వచ్చే అవకాశం ఉందని నిఘా వర్గాలు, పోలీసులు భావిస్తున్నారు. వీరిని రహస్య ప్రదేశంలో విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

# విశాఖ మహిళకు కరోనా పాజిటివ్... హోం ఐసోలేషన్‌కు తరలింపు

విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దిలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. భయపడాల్సిన అవసరం లేదని, బయటకు వచ్చేటప్పుడు ఖచ్చితంగా మాస్కులు ధరించాలని వైద్యులు సూచించారు.

# "మహానాడు" పసుపు సైనికుల అతి పెద్ద పండుగ

**●కడపలో జరిగే మహానాడును విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): "మహానాడు" ఈ పేరు వింటేనే తెలుగుదేశం పార్టీ నాయకలు... కార్యకర్తలు... అభిమానుల్లో మాటల్లో చెప్పలేని ఆనందం, ఒక పులకింత అని తెలుగుదేశం పార్టీ జోన్-2 కో ఆర్డినేటర్ ఆర్వీ సుజయ్ కృష్ణ రంగారావు, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరావు, మద్దిపాటి వెంకటరాజు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, అనపర్తి ఇన్‌ఛార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి తదితర నేతలు నొక్కి ఒక్కానించారు. తెలుగుదేశం పార్టీ పసుపు పండగ ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడును పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి నియోజకవర్గాల వారీగా భారీఎత్తున జన సమీకరణ చేయాలంటూ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం జెఎన్ రోడ్డులోని చెరుకూరి కన్వెషన్ హాల్లో శుక్రవారం రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా స్థాయి మహానాడు వేలాదిగా తరలి వచ్చిన నేతలు, కార్యకర్తల మధ్య కన్నుల పండుగవగా జరిగింది. తోలుత తెలుగుదేశం జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నేతలంతా పూలమాల పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జోన్-2 కో ఆర్డినేటర్ సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ...** గత 40 సంవత్సరాలుగా పేద, బడుగు వర్గాల పక్షాన నిలబడి వారిని అభివృద్ధి బాటలో నడిపించాలని తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. గత ఐదేళ్లలో ఒక దుష్టుడి పాలనతో రాష్ట్రం అన్ని రకాలుగాను చిన్నాభిన్నమైందని అన్నారు. ఆ దుష్టుడుని ఎదుర్కోవడానికి పార్టీలన్నీ ఏకమై కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్రం గత వైభవాన్ని సాధిస్తుందని అన్నారు. గత రాక్షస పాలనలో వేధింపులకు, అక్రమ కేసులకు గురైన పార్టీ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మనం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సమయానికి చాలామంది కష్టపడిన నాయకులకు పదవులు లభించాయని, త్వరలో స్థానిక సంస్థల్లోనూ ఇతరత పదవులు వస్తాయని కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో సాధ్యమవుతుందన్నారు.

**సభకు అధ్యక్షత వహించిన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ...** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పసుపు పండగ కడపలో జరుగుతుందని ఈ పండక్కి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. గత రాక్షస ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకుల పై, కార్యకర్తలపై అక్రమ కేసులు వేధింపులు గురు చేశారని అలాంటి వారికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. చంద్రబాబు నాయుడిని 53 రోజుల పాటు జైలులో ఉంచారని, అలాగే తనను, తన తండ్రి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును కూడా అన్యాయంగా జైలులో ఉంచారని, అన్నింటినీ ఎదుర్కొని నిలదొక్కుకున్నామన్నారు. ఈ సంవత్సరకాలంలో కుటమి ప్రభుత్వం చేపట్టిన బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ళ అనేక ఇబ్బందులుపడ్డామన్నారు. ఆ సమయంలో మనం చేసిన పోరాటం వృధ్ధాగా పోలేదన్నారు. ఉద్యమించాం.. అధికారంలోకి వచ్చామన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టి వాటిని నిర్మూలించామన్నారు. తప్పుదు చేసిన వారిపై తనమన అనే బేధం లేకుండా కఠిన చర్యలు తీసుకుని ప్రశాంతమైన నగరంగా తీర్చిదిద్దామన్నారు.

**గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ...** తెలుగువారి ఆత్మ గౌరవం, విశ్వాసానికి తెలుగుదేశం పార్టీ ప్రతీకని, తెలుగు వారి అభివృద్ధిలో విడదీయరానీ అనుబంధం ఉందన్నారు. తెలుగు వారి ఆత్మ తెలుగువారి పౌరుషాన్ని దేశ విదేశాల్లో తెలియ చెప్పిన ఎన్టీఆర్‌కు చెప్పిన భారతరత్న అవార్డు ఇవ్వాల్సిందిగా తీర్మానం చేశారు.

**అనపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ...** కాకినాడ అనపర్తి, బిక్కవోలు కెనాల్ రోడ్డుల అభివృద్ధికి రూ.13 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భోగాపురం విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు పెట్టాలని తీర్మానం చేశారు.

**రాజానగరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ...** నియోజవర్గం నుంచి మహానాడుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం : ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ప్రజల సమస్యలకు సరైన పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం మార్గం చూపేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు. నేడు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 163 వినతులు వచ్చినట్లు తెలిపారు.సమస్యలను బట్టి వాటి పరిష్కార సమయం ఉంటుందని అన్నారు. ప్రజలు ఇచ్చిన సమస్యల వినతులు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## గుడివాడ అభివృద్ధికి రూ.136 కోట్ల నిధులు మంజూరు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ పట్టణ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుండి రూ.136 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. మంజూరైన నిధులతో అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ కూడా త్వరలో పూర్తవుతుందని ఆయన వెల్లడించారు. గుడివాడ పట్టణం రాజేందర్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో... ఏపీ అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్,సెంట్రల్ డిజైన్ ఆఫీస్ మరియు మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము శుక్రవారం సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో సిఆర్డిఏ, అమృత 2.0, స్పెషల్ గ్రాంట్, కింద మంజూరైన నిధులతో గుడివాడ పట్టణంలో చెయ్యనున్న అభివృద్ధి పనులను, అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..... గుడివాడ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుండి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఏపీ సిఆర్డిఏ నుండి రూ. 8కోట్లు,స్పెషల్ గ్రాంట్ కింద రూ. 10కోట్లు, అమృత 2.0లో భాగంగా రూ. 116.34కోట్లు, జనరల్ ఫండ్స్ నుండి రూ. 1.56కోట్లు మొత్తం రూ. 136 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. మంజూరైన నిధులతో పట్టణంలోని పురపాలక సంఘ రెండు సమ్మర్ స్టోరీ ట్యాంకుల అభివృద్ధి,13 కిలోమీటర్ల మేర డ్రైనేజీల అభివృద్ధి, ఎస్టీపీ నిర్మాణం జరుగుతుందన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి అవుతుందని ఎమ్మెల్యే రాము చెప్పారు.

# ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి

**●పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనులపై మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్**



విజయవాడ (చైతన్యరథం): ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్‌ల సీఈ, ఎస్ఈ, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షంతో వేగంగా జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తోందని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

# కృష్ణా జిల్లాను అభివృద్ధికి కేంద్రంగా మారుద్దాం

**● మినీ మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అయితే.. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అతిపెద్ద పండుగ మహానాడు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు, మచిలీపట్నం శాసనసభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణా జిల్లా మినీ మహానాడు వేడుకలో పార్లమెంటు అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకి ఉన్న సంస్థాగత నిర్మాణం ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి లేదు. ఆరోజు అన్న నందమూరి తారక రామారావు నిర్ణయం మేరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం. నాటి నిర్ణయం ఫలితంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కార్యకర్తలు అండగా నిలిచారు. ఎంత మంది నాయకులు పార్టీని వీడినా కార్యకర్తలు పార్టీని వీడలేదు. తెలుగుదేశం అనేది నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ. నాడు అన్న ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో ముందుకు వెళ్తే.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తెలుగువారిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలని శ్రమిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీపై కక్ష గట్టి వేధింపులకు పాల్పడ్డాడు. కానీ కార్యకర్తల నిబద్ధత కారణంగా మళ్లీ అధికారంలోకి వచ్చాం. కుటుంబ సాదికార సారథుల నియామకం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. తద్వారా రాబోయే కాలమంతా తెలుగుదేశం పార్టీదే. 2024 ఎన్నికల్లో అప్రజాస్వామిక పాలనను ప్రజలు, కార్యకర్తలు తరిమికొట్టాం. 2029 ఎన్నికల్లో మళ్లీ గెలిచి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకునేలా చేసుకోవాలి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. పెన్షన్లు, అన్న క్యాంటీన్లు అమలు చేస్తున్నాం. త్వరలోనే తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీ భవ పథకాలను ప్రారంభించబోతున్నాం. ఈ కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికీ వివరించాలి. సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల్ని ఏర్పాటు చేసుకుంటున్నాం. మద్యం కుంభకోణంలో అంతా బయటపడేసరికి.. దిక్కుతోచక మనపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అరాచకాలను, తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టి ముందుకు వెళ్లాలి. పెడన రోడ్డులో 2 ఎకరాల్లో జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే ఏడాది మహానాడును ఆ కొత్త పార్టీ కార్యాలయంలో నిర్మించుకుంటాం. ఏడు నియోజకవర్గాల నుండి కార్యకర్తలు, నాయకులు ముందుకు వస్తే నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకుందాం. కృష్ణా జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు అడుగులు వేయాలి. మరోవైపు.. కృష్ణా జిల్లాను సీఆర్డీఏలో విలీనం చేయడం ద్వారా మరింత అభివృద్ధి సాకారం అవుతుంది. అందుకోసం అవసరమైతే ఎమ్మెల్యేలంతా ముఖ్యమంత్రిని కోరుదాం. మల్లవల్లిని అభివృద్ధి చేసుకుంటూ... పారిశ్రామికాభివృద్ధికి చర్యలు చేపట్టాం. విజయవాడ మచిలీపట్నం రోడ్డు 6 లైన్లతో అభివృద్ధి చేయబోతున్నాం. అదే సమయంలో బందరు పోర్టు నుండి అమరావతికి ఇన్లాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి ఆస్కారం లభిస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# కడప మహానాడును విజయవంతం చేద్దాం...

- గురుతర బాధ్యతగా భావించి ఎన్టీఆర్ జిల్లా నుంచి పెద్దఎత్తున శ్రేణులు తరలి వెళ్ళాలి
- పిలుపునిచ్చిన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్...



ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): పార్టీ 43 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా కడపలో మహానాడు కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని, పార్టీ శ్రేణులు గురుతర బాధ్యతగా ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు జరిగే మహానాడు కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి వెళ్లాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్ పిలుపునిచ్చారు. గత గురువారం మైలవరం నియోజకవర్గం గుంటుపల్లిలో నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన రఘురామ్ పార్టీ నేతలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... తెలుగు వారి ఆత్మగౌరవం కోసం 43 ఏళ్ల కిందట అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలుగు నేలనే కాకుండా దేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిందన్నారు. నియంతలను తలపించే నాటి ఢిల్లీ పెద్దల పెత్తనాన్ని దౌర్జన్యాలను అడ్డుకట్ట వేస్తూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. నాటి ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల కోసం నిరంతరం పాటుపడుతున్నారని, సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల అరాచక వైసీపీ పాలనకు ఘోరీ కట్టిన రాష్ట్ర ప్రజలకు కూటమికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని 164 సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ చరిత్రలో కడపలో మహానాడు కార్యక్రమం నిర్వహించుకోవడం ఇదే తొలిసారని, మహానాడు అంటేనే టీడీపీ శ్రేణులకు పండుగ అని అన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పెద్దఎత్తున జరుగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబుకు అండగా ఉండాలని, వ్యక్తుల కంటే పార్టీ గొప్పదని, పార్టీ కంటే రాష్ట్రం గొప్పదని, రాష్ట్రం కంటే ప్రజలు గొప్పవారని నెట్టెం పేర్కొన్నారు.

**పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ...** అవినీతిపరుడైన, అప్రజాస్వామిక వాది అయిన జగన్‌తో స్నేహం చేసి, అవినీతిలో పాలుపంచుకున్న ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇప్పుడు జైలు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు లా చదువుకున్నావా? లేక కొనుక్కున్నావా? ఐపీఎస్, ఐఏఎస్‌లకు ప్రత్యేక న్యాయం ఏమైనా ఉందా? నేరం చేసేవారిని వదిలిపెట్టాలని రాజ్యాంగంలో రాసి ఉందా? అని ప్రశ్నించారు. నేను చెబితే జగన్ వింటాడని విర్రవీగిన ధనుంజయ్‌రెడ్డి జైలుపాలయ్యాడు, ఆడుదాం ఆంధ్రా పేరుతో మాజీ మంత్రి రోజా కోట్లు కాజేసింది, రోజా కూడా జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదన్నారు. ఒక దొంగ, ఒక ఫ్యాక్షనిస్టుకు సపోర్టు చేసిన అందగాడు ఈ రోజు జైల్లో ఉన్నాడు. ఈకలు పీకిన కోడిలా ఉన్న ఎంత అందంగా ఉన్నాడో చూడండి అంటూ రామయ్య ఎద్దేవా చేశారు.

**ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ...** ఎన్టీఆర్ జిల్లా మినీ మహానాడులో ఎమ్మెల్యే జగన్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ ఎంపి కేశినేని శివనాథ్, లిక్కర్ స్కామ్ ఎవరి హయంలో జరిగిందో చెప్పాలంటూ సూటిగా ఎమ్మెల్యే జగన్ను ప్రశ్నించారు, లిదమ్ము దైర్యం వుంటే ఎమ్మెల్యే జగన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ సవాల్ విసిరారు, ఎమ్మెల్యే జగన్‌కి లాగా సూట్ కంపెనీలు పెట్టే అలవాటు లేదు, బ్లూ మీడియాలో రాసిన కంపెనీలు ఎక్కడ వున్నాయో జగన్ సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

**మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ...** ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఖ్యాతిని చాటింది తెలుగుదేశం పార్టీ, టీడీపీ సభ్యునిగా ఉండటం గౌరవం, అన్న ఎన్టీఆర్ ఆశయాల సాధనకు విశేష కృషి చేయాలన్నారు. దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఏపీ సమగ్రాభివృద్ధి చెందడం ఖాయమని, పేదల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, కోటికి పైగా సభ్యత్వాలతో రికార్డు సృష్టించిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు.

**ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...** ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. ఎన్టీఆర్ సంక్షేమానికి బాటలు వేస్తే.. సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ...** నారా లోకేష్ బాబుకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్ష పదవి ఇవ్వాలని కడప మహానాడులో తీర్మానం ప్రవేశపెట్టాలని అందుకు అందరూ చప్పట్లు కొట్టి మద్దతు ప్రకటించాలని కోరారు. విజయవాడ మాజీ ఎంపీ కేసినేని నాని వైసీపీకి కోవర్టు అని, రాజధాని విషయంలో విషబీజాలు వేస్తున్నారని అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్‌పై లేనిపోని మాటలు చెప్పి పార్టీకి డామేజ్ చేస్తున్నారని మండిపడ్డారు.

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ...** మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి కావాలని, 2024న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పు అప్పట్లో ఎన్టీఆర్‌కి ప్రజలు ఇచ్చారని, జగన్ నిరకుశపాలన, నియతృత్వ పాలన అందించారని కాబట్టి ప్రజలు వ్యతిరేక ప్రభుత్వానికి చరమగీతం పాడారని అన్నారు. రాష్ట్రాన్ని నడిపే దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు.

**స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ...** విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని చిలకపలుకులు పలకడం మానుకోవాలన్నారు. జగన్‌రెడ్డి దగ్గర చిల్లర తీసుకునే వ్యక్తి నాని అని అన్నారు. కూటమి ప్రభుత్వ విజయాన్ని జీర్ణించుకోలేని కేశినేని నాని ట్విట్టర్‌లో పోస్టులు పెడుతూ అసూయ వెళ్లగక్కుతున్నారని, బ్యాంకులను మోసం దబ్బు దోచుకున్న వ్యక్తి కేశినేని నాని అన్నారు. తానే ఏ తప్పు చేయకపోతే సీబీఐ విచారణ ఎదుర్కోవాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోటా వీరబాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి యార్లగడ్డ సూకమ్మ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మలు ప్రసంగించారు.

## మున్సిపల్ నిధుల స్వాహాలో విడదల రజనీ పాత్రపై సమగ్ర విచారణ జరిపించండి

- విచారిస్తే రజనీ, ఆమె మరిది గోపి ప్రమేయం బయటపడుతాయి



చిలకలూరిపేట (చైతన్యరథం): ఇటీవల చిలకలూరిపేట మున్సిపాలిటీలో వెలుగు చూసిన నిధుల స్వాహాలో మాజీమంత్రి రజనీ, ఆమె మరిది గోపిలే అసలు దోషులని, వారి పాత్ర, ప్రమేయం తేలాంటే నిదులు కాజేసి పరారైన ఇక్కుర్తి గంగాభవాని, ఆమె భర్త పవన్‌లను విచారించాలని స్థానికుడు షేక్ మాబు సుభాని మరియు స్థానికులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని కోరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రజావేదిక నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలు స్వీకరించిన ఆయన, వాటి పరిష్కారంపై వెంటనే అధికారులతో మాట్లాడారు. వైసీపీ హయాంలో నియోజకవర్గంలో విచ్చలవిడి అవినీతికి పాల్పడిన విడదల రజనీ, ఆమె మరిది గోపి, అనుచరులపై వచ్చిన ఫిర్యాదుల్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రత్తిపాటి, సమగ్ర విచారణ జరిపించి అవినీతిపరులకు శిక్ష పడేలా చూస్తానని ఫిర్యాదుదారులకు భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ నిధుల స్వాహాలో అసలు దొంగలు విడదల రజనీ.. ఆమె మరిది గోపీనే. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చిలకలూరిపేటలో వెలుగుచూసిన రూ. 35లక్షల నిధుల గోల్ మాల్ వ్యవహారంలో అసలు దోషులు రజనీ, ఆమె మరిది గోపీలేనని పట్టణవాసులు షేక్ మాబు సుభాని తదితరులు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు.

**రేకులు వేయాలంటే రూ.15లక్షల ఇవ్వాలని బెదిరించారు**

వైసీపీ ప్రభుత్వంలో తన రైస్ మిల్లుపై రేకులు వేసుకుంటుంటే, అప్పటి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సునీత పనులు అడ్డుకుని, అప్పటి మంత్రి విడదల రజనీని కలిసి మాట్లాడుకోవాలని తనను బెదిరించారని ఇంటూరి సుబ్బారావు శుక్రవారం మాజీమంత్రి ప్రత్తిపాటికి చెప్పారు. తాము కొత్తగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని, పాడైపోయిన పాత రేకుల స్థానంలో కొత్తవి వేసుకుంటున్నామని, దానికి రజనీని ఎందుకు కలవాలని అప్పట్లో ప్రశ్నిస్తే తనను భయపెట్టారని సుబ్బారావు చెప్పారు. నెలరోజులు పనులు ఆపడంతో చివరకు చేసేదేం లేక రజనీ మరిది విడదల గోపిని కలిస్తే, తమకు రూ. 15లక్షలు ఇచ్చి రేకులు వేసుకోవాలని చెప్పాడని ఫిర్యాదుదారు సుబ్బారావు ప్రత్తిపాటికి తెలియచేశారు. అంత డబ్బు ఇవ్వలేనని కాళ్లావేళ్లా పడి బతిమాలితే చివరకు రూ. 8లక్షలు ఇవ్వాలని, లేకుంటే రైస్ మిల్ కూడా నడవనివ్వమని గోపి బెదిరించడంతో ఆ మొత్తం సొమ్ము ఇచ్చి పని పూర్తిచేసుకున్నానని ప్రత్తిపాటికి చెప్పుకొని సుబ్బారావు వాపోయారు. ఆనాడు తనను ఇబ్బంది పెట్టిన వారిని ఏమీ చేయలేకపోయానని, కూటమిప్రభుత్వంలో న్యాయంచేస్తారనే ఫిర్యాదు చేస్తున్నానని, తన సమస్యపై తగిన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని బాధితుడు సుబ్బారావు, ప్రత్తిపాటిని అభ్యర్థించారు. నాడు జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు తెలుసుకొని సుబ్బారావుని ఇబ్బందిపెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి పోలీసులను ఆదేశించారు.

## గ్రామాల్లో మట్టి తవ్వకాల అనుమతులు మంజూరు

- జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీ రూల్స్ చదువుకోవాలి : యార్లగడ్డ



విజయవాడ (చైతన్యరథం): గ్రామంలోని రైతులు, ప్రజల అవసరాల కోసం చెరువుల్లో మట్టి తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలోని తన కార్యాలయంలో వెంకట్రావ్ విలేకరులతో మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులలోని మట్టిని ప్రజ అవసరాల కోసం తరలించుకునేందుకు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చెరువుల్లో మీటర్ లోతు మాత్రమే మట్టితవ్వి ట్రాక్టర్లు, ఎడ్లబడిలో మాత్రమే మట్టిని తరలించుకోవాలని చెప్పారు. ఆయా పంచాయతీలకి నామమాత్రం రుసుము చెల్లించి మట్టిని తోలుకోవాలన్నారు. రాత్రివేళ మట్టి తవ్వకాలు అనుమతులు ఇచ్చేది లేదని చెప్పిన ఆయన మట్టి తరలింపు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై అవాకులు చవాకులు పేలుతున్న జగన్మోహన్ రెడ్డి వైఖరిని ఆయన తప్పుపట్టారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా రాజధాని అమరావతిని మార్చాలని శక్తి వంచన లేకుండా కృషి చేశారని ఆయన కుయుక్తులు పారకపోవడంతో మూడు రాజధాని అంశాన్ని తెరపైకి తెచ్చారని గుర్తు చేశారు. జగన్ సీఎంగా ఉండగా రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా రాజధాని నిర్మాణ పనులు చేస్తుంటే చూసి ఓర్వలేక ఇష్టారీతిన మాట్లాడటం తగదని హితవు పలికారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను లాగేసి చంద్రబాబు ప్రతిపక్ష హోదా తీసేస్తానన్న జగన్ ఇప్పుడు ఏ విధంగా ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని నిలదీశారు. అసెంబ్లీ రూల్స్ తెలిసే అబద్ధాలు ఆడుతున్న జగన్ ఒకవేళ అసెంబ్లీ రూల్స్ గుర్తు లేకపోతే నిబంధనల పుస్తకాన్ని నాలుగుసార్లు చదువుకోవాలని జగన్‌కు హితవు పలికారు.

## విద్యుత్ ఉపకేంద్రంలో నూతన ఫీడర్‌ను ప్రారంభించిన ఎం.ఎం. కొండయ్య

చీరాల (చైతన్యరథం): విద్యుత్ ఉపకేంద్రంలో కొత్తగా నిర్మించిన ఫీడర్ బ్రేకర్‌ను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పందిళ్ళపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో గత కొంతకాలంగా పనిచేయని ఫీడర్ బ్రేకర్ స్థానంలో నూతనంగా నిర్మించిన ఫీడర్ బ్రేకర్‌ను 11 లక్షలతో నిర్మించి ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. పందిళ్ళపల్లి ప్రజలకు విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు ఎక్కువగా ఉండేవని సమస్యను నా దృష్టికి తెచ్చిన వెంటనే అధికారులతో చర్చించి మూడు రోజుల్లోనే నూతన బ్రేకర్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు 16000 మందికి సోలార్ ప్యానల్ రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. పీఎం సూర్యగర్ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ రూఫ్ టాప్ మీద సోలార్ ప్యానల్ నిర్మించి విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 1కేవీ. 30000, 2కేవీ 60000, 3కేవీ 78000 సబ్సిడీ రూపంలో ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కే జాన్ థామస్ చీరాల డి ఈ పి శ్రీనివాసరావు వేటపాలెం రూరల్ ఏఈ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు పార్లమెంట్ మహానాడు జరిగింది. కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ముందుగా పార్టీ ప్రతినిధుల నమోదు కార్యక్రమం జరిగింది. అనంతరం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళి అర్పించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. పహల్గాం దాడిలో చనిపోయిన అమాయకులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు, ఇటీవల కాలంలో మృతి చెందిన పార్టీ కార్యకర్తలకు సంతాపం ప్రకటించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గ తీర్మానాలను ప్రవేశపెట్టారు. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాలను నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శి కనపర్తి గంగాధర్ బలపరిచారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాలను చదలవాడ కొండయ్య బలపరిచారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాలను పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్ బలపరిచారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాలను పెన్నా డెల్టా చైర్మన్ గోపి బలపరిచారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రవేశపెట్టిన తీర్మానాలను మాజీ శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి బలపరిచారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రవేశపెట్టిన నెల్లూరు నగర నియోజకవర్గ తీర్మానాలను మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి బలపరిచారు. చివరిగా నెల్లూరు పార్లమెంట్‌కు సంబంధించిన పది తీర్మాలను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ప్రవేశపెట్టారు.





# ఇచ్చిన మాట కోసం సొంత నిధులతో వంతెన నిర్మాణం

### పుట్టిన రోజువేళ స్వయంగా ప్రారంభించి, మళ్లీ ప్రత్యేకత చాటుకున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, (చైతన్యరథం): బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు. బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో గతంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు నరేంద్ర వర్మకు గ్రామంలో సమస్యలను తెలియచేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న వెస్ట్ బాపట్ల ఛానల్ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే తప్పకుండ వంతెన నిర్మాణం చేపడతామని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పీ4 కార్యక్రమంలో భాగంగా సొంత నిధులుతో సుబ్బారెడ్డి పాలెం



గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన ఏర్పాటు చేసారు. ఈ వంతెన ఏర్పాటుతో పడమర బాపట్ల పంచాయతీల్లో డంపింగ్ యార్డుకు ఎటువంటి సౌకర్యం లేదు. ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా డంపింగ్ యార్డ్‌కు మార్గం సుగమమయింది. గతంలో గ్రామస్తులు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా ఇప్పటికిప్పుడు వారి ఇబ్బందులు అన్ని తిరిపోయాయి. అదే విధంగా ఈ వంతెన ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల కల నెరవేర్చిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కడప మహానాడు 2025 ఏర్పాట్లు

కడప, (చైతన్యరథం): మహానాడు వేదిక వద్ద ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించామని టీడీపీ సీనియర్ నాయకులు వెల్లడించారు. వేదికలు, పార్కింగ్, భద్రత, వసతి వంటి ప్రతి అంశాన్ని సమగ్రంగా పర్యవేక్షిస్తూ, తక్షణమే మిగిలిన పనులు పూర్తయ్యేలా సూచనలు అందించామన్నారు.





తెలుగుదేశం పార్టీ మహానాడు సన్నాహక ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భావనాల శాఖ మంత్రి వర్యులు బీసీ.జనార్ధన్ రెడ్డితో కలిసి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



# ఘనంగా ప్రకాశం జిల్లా మహానాడు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ఒంగోలు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా మహానాడు-2025 కార్యక్రమం ఒంగోలు నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యాక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, అన్ని నియోజకవర్గాల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వెంకన్న పాదాల చెంత... అతిరథులతో టీడీపీ మహానాడు మోత

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి పార్లమెంట్ మినీ మహానాడులో జోనల్ కోఆర్డినేటర్ దీపక్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, బొజ్జల సుధీర్‌రెడ్డి, నెలవల విజయశ్రీ, తిరుపతి నియోజకవర్గ బాధ్యులు సుగుణమ్మ, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మితో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, పరసారత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ టీడీపీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణలను వివరించారు. కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి గొల్ల నరసింహయాదవ్ అధ్యక్షత వహించారు.



# దివ్యాంగులకు అండగా ఎంపీ వీపీఆర్

### నలుగురికి ట్రై సైకిళ్ల అందజేత

నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా వ్యాప్తంగా వందలాదిమంది దివ్యాంగులను ఆదుకుంటున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందచేశారు. నడవలేక అవస్థలు పడే ప్రతి ఒక్క దివ్యాంగుడికీ ట్రై సైకిల్ అందచేయడం వీపీఆర్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. కొడవలూరు మండలం యల్లాయపాలెంకు చెందిన చెంచయ్య, ముదివర్తికి చెందిన కోటయ్య, ఇందుకూరుపేట మండలం దేవిస్పేట కు చెందిన మనోహర్, అనుమసముద్రం మండలం సోమశిలకు చెందిన కామేశ్వరి నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు అందుకున్నారు. ట్రై సైకిళ్ళు అందుకున్న దివ్యాంగులు ఎంపీ వేమిరెడ్డి దాతృత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ ఆగ్రో ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



# హనుమజ్జయంతి వేడుకల్లో బండలాగుడు పోటీలు

### ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు

బెస్తవారిపేట, (చైతన్యరథం): చింతలపాలెం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శరవేగంగా పైప్‌లైన్ పనులు

**రాప్తాడు ఎమ్మెల్యే సునీత స్పష్టీకరణ, త్వరలో పీఏబీఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ ప్రాంతాలకు తాగునీరు, అటవీ ప్రాంతంలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**




రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు పీఏబీఆర్ నుంచి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం ఆమె వడ్డుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో జరుగుచున్న పైప్ లైన్ పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి 97 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. పీఏబీఆర్ నుంచి తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ఆత్మకూరు మండలంలో 17పంచాయతీలలోని 25 గ్రామాలకు, అనంతపురము రూరల్ మండలంలో 16 పంచాయతీలలోని 23 గ్రామాలకు త్రాగునీరు అందనుంది. అయితే పైప్ లైన్ నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల – గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందని ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఏబీఆర్ నుంచి ఆత్మకూరు వరకు పైపులైన్ దాదాపు పూర్తైంది. ఆత్మకూరు నుంచి అనంతపురం వరకు 6.0 కిలోమీటర్లకు పైపులు టాటా కంపెనీ ఖరగ్ పూర్ నుంచి తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ పని పూర్తి అయిన వెంటనే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీటి సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో చిన్నంపల్లి, సజ్జలకాలువ, సిండికేట్ నగర్, అక్కంపల్లి, సోమలదొడ్డి, నరసనాయునికుంట, ఎం.బి.పల్లి, ఆకుతోటపల్లి కక్కలపల్లి, ఎస్.కె.యూనివర్సిటీలలో ఓహెచ్ఎస్సార్ ట్యాంకల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రెండు మండలాల పరిధిలో ఇక తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# పేదలపాలిట పెన్నిధి సీఎం చంద్రబాబు : ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

**16మందికి రూ.14.58లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

ధర్మవరం, (చైతన్యరథం): పేదవాడి ఆరోగ్యానికి కష్టం వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేనున్నానంటూ ఆదుకుంటున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 16మందికి 14లక్షల 58వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎవరికైనా పెద్ద జబ్బులు వస్తే ఆరోగ్యశ్రీ వర్తించక ఆర్థికంగా చాలా ఖర్చులు పెట్టుకుంటున్నారన్నారు. ఇలాంటి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ కింద ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటికే వైద్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక మార్పులు తీసుకొస్తున్నారని.. పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా కూడా నేనున్నానంటూ సాయం అందిస్తున్నారన్నారు. ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటికే చాలా మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారని.. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీరామ్ ధన్యవాదాలు చెప్పారు.

# జిల్లా మహానాడును విజయవంతం చేయండి

**మాజీమంత్రి పల్లె పిలుపు, ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప**

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి మండలం మామల కుంట క్రాస్ వద్ద శనివారం నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఇతర టీడీపీ నాయకులు శుక్రవారం మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు.



టీడీపీ జిల్లా మహనాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. మహానాడుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి భోజన సదుపాయంలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని మాజీ మంత్రి పల్లె సూచించారు, జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్, సుబ్రి స్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రామారావు, లక్ష్మీపతి, గాయత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, జిల్లా టీడీపీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# మహానాడు వాలంటీర్లతో సన్నద్ధతా సమావేశం

**దిశానిర్దేశం చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి**

కడప, చైతన్యరథం): నగరంలోని ద్వారకనగర్‌లో మహానాడు సభ ప్రాంగణం వద్ద వాలంటీర్లు, కమిటీ ఏర్పాటుకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో, పోలిట్‌బ్యూరో సభ్యుడు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రెడ్డయ్య యాదవ్, మసాపేట శివ, వేణు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు, యువత పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# యుద్ధం తప్పనపుడు అరచేయి కూడా ఆయుధమే

**పరిటాల రవిని గుర్తు చేసిన శ్రీరామ్ ఉద్వేగ ప్రసంగం**

ధర్మవరం, (చైతన్యరథం): యుద్ధం తప్పదన్నప్పుడు అర చేయి కూడా ఆయుధంగా మారుతుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరంలో నియోజకవర్గ మినీ మహానాడు అట్టహాసంగా సాగింది. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ నగర్ లోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమానులు పరిటాల శ్రీరామ్ కి గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎన్టీఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఇటీవల ఉగ్రవాదుల దాడిలో మరణించిన పెహల్గామ్ మృతులకు, యుద్ధంలో అమరులైన సైనికులకు కూడా నివాళులర్పించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రం గురించి చెప్పాలంటే 1983కు ముందు తర్వాత అని చెప్పాలన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాతనే దేశంలో తెలుగోడి సత్తా తెలిసిందన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో మెట్లు ఎక్కించారన్నారు. ప్రస్తుతం నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతమయిందన్నారు. ఐదేళ్ల పాటు వైసీపీ రాక్షస పాలనలో పార్టీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల పక్షాన పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. మనం ధర్మవరం ఎమ్మెల్యే అవ్వాలని పోరాడలేదని.. వైసీపీ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే పని చేశామన్నారు. అయితే గత 11నెలలుగా జరుగుతున్న సంఘటనలను చూసి ఎవరు మైండ్ డైవర్ట్ చేసుకోవద్దన్నారు. మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చూసిన వాటికంటే ఇవి గొప్పవి, పెద్దవి కాదన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. అందరికీ మంచి జరిగే రోజు వస్తుందన్నారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరు చూడలేదు అన్నట్టు వ్యవహరిస్తుంటారని.. అలాంటి వారిని మర్చిపోమన్నారు. ధర్మవరం తనకు ఎంతో ఓపిక నిచ్చిందని.. కానీ తనలో ఉన్న ఒరిజనల్ మాత్రం అలానే ఉందని వెల్లడించారు. పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప మాట్లాడుతూ ధర్మవరంలో కూటమి గెలుపు కోసం టీడీపీ కార్యకర్తలు చేసిన కష్టాన్ని ఎవరూ మరువలేరన్నారు. వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, పరిటాల శ్రీరామ్ అండగా ఉంటారన్నారు.




# అనంత మేయర్‌కూ కడప మేయర్ గతే

**మాజీ ఎమ్మెల్యే అనంతతో కలిసి అవినీతి బాజా**

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు**



అనంతపురము, (చైతన్యరథం): కడప మేయర్ తరహాలో అనంతపురం మేయర్ అవినీతి కూడా త్వరలో బయటపడుతుందని ఆయనపై కూడా చర్యలు తప్పవని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. నగరపాలక సంస్థలో స్వచ్ఛ వాహనాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెండు కోట్ల 5 లక్షల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామితో కలసి ఆయన ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీపింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ఐదేళ్లలో నగరపాలక సంస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. కేవలం 11 నెలల్లోనే దీనిని గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. డంపింగ్ యార్డ్‌లో మేయర్ వసీంతో పాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 22 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇందులో 9 కోట్ల రూపాయల వరకు రుజువయ్యిందన్నారు. త్వరలోనే రిపోర్టు రానుందన్నారు. కడప మేయర్ చేసిన 36లక్షల అవినీతికే పదవి కోల్పాయారన్నారు. ఇక్కడ డమ్మీ మేయర్ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై కూడా చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. చిన్న రైడ్ కూడా నిర్వహించకపోవడం వలన అడిగే వారు లేకుండా పోయారన్నారు. అందుకే ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పీపీపీ మోడల్‌లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాల గనులు ఈశాన్య రాష్ట్రాలు

## - ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రారంభించిన మౌలిక సదుపాయాల విప్లవంతో నేడు ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి పథంలో ముందంజ వేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం దేశ రాజధానిలో రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు ఓ వైవిధ్యం ఉందన్నారు. ఆ వైవిధ్యమే ఈశాన్య రాష్ట్రాలకు బలమని ఆయన స్పష్టం చేశారు. భారతదేశమే ఒక వైవిధ్య భరితమైన దేశమని, అలాంటి దేశంలో ఈశాన్య రాష్ట్రాల ప్రాంతం అత్యంత వైవిధ్యభరితమైన భాగమని అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల వైవిధ్యానికి వాణిజ్యం నుంచి సంప్రదాయం వరకు, వస్త్ర రంగం నుంచి పర్యాటకం వరకూ బలాన్ని ఇస్తుందన్నారు. టీ, వెదురు ఉత్పత్తులు, సహజ వాయువు, క్రీడలు, నైపుణ్యానికి ఈశాన్య రాష్ట్రాలు పర్యాయ పదమని చెప్పుకొచ్చారు. ఇక ఆర్గానిక్ ఉత్పత్తులకు సైతం ఈ రాష్ట్రాలు కొత్త ప్రపంచమని కీర్తించారు.

అలాగే దేశానికి ఈశాన్య ప్రాంతం శక్తి కేంద్రమన్నారు. కానీ తమకు మాత్రం ఈ రాష్ట్రాలు అష్టలక్ష్ములతో సమానమని ఆయన అభివర్ణించారు. ఈస్ట్ అంటే దిశ మాత్రమే కాదని.. .. ఈఏఎస్‌టీ అంటే ఎంపవర్ (సాధికారత), యాక్ట్ (చర్య), స్ట్రేంథెన్ (బలోపేతం), పరివర్తన ( ట్రాన్స్‌ఫారమ్) అంటూ ప్రధాని మోదీ వివరించారు.

గతంలో ఈశాన్య రాష్ట్రమంటే.. సరిహద్దు ప్రాంతంగా మాత్రమే అంతా భావించేవారని గుర్తు చేశారు. కానీ ఆయా రాష్ట్రాలు నేడు అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నాయన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు..పర్యాటక రంగాన్ని ఆకర్షణీయంగా మారుస్తాయన్నారు. అంతేకాకుండా అవి పెట్టుబడిదారులకు మరింత విశ్వాసాన్ని అందిస్తాయని చెప్పారు. ఈశాన్యంలో తాము మౌలిక సదుపాయాల విప్లవాన్ని ప్రారంభించామని.. అది ప్రస్తుతం అవకాశాల భూమిగా మారుతోందని చెప్పారు. ఈశాన్యంలో అనుసంధానత మరింత బలపడుతోందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోని సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈశాన్య ప్రాంతం పాత్ర బలపడుతోందన్నారు. దేశాభివృద్ధిలో ఈశాన్య రాష్ట్రాల ప్రాముఖ్యతను ప్రధాని మోదీ ఈ సందర్భంగా సోదాహరణగా వివరించారు. ఈశాన్య ప్రాంతంలోని ప్రతి రాష్ట్రం పెట్టుబడులకే కాదు.. నాయకత్వానికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తుందన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా తూర్పు భారతదేశం ప్రాముఖ్యతను ప్రధాని మోదీ వివరించారు.

# ఉగ్రవాదానికి దీటైన జవాబు ఆపరేషన్ సిందూర్

## - కేంద్ర హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి దీటైన జవాబు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పహల్గాం దాడులతో అన్ని హద్దులూ దాటిన ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించడానికి.. వారి స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిందన్నారు. దేశ రాజధానిలో శుక్రవారం జరిగిన 22వ బీఎస్‌ఎఫ్ పురస్కార కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను భారత్ బయట పెట్టడంతో.. ఆ దేశం ఉగ్రవాదులను పోషిస్తున్నదనే నిజం మరోసారి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా కొనియాడిందని షా పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్‌ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయన్నారు.

గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు అప్పటి ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం.. నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం.. త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా అన్నారు. పాక్.. భారత్‌పై క్షిపణులు ప్రయోగించిన సమయంలో దేశాన్ని కాపాడడంలో బీఎస్‌ఎఫ్ దళాలు ముఖ్యపాత్ర పోషించాయని అమిత్ షా అన్నారు. బంగ్లాదేశ్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్‌ఎఫ్ పాత్రను అభినందించారు. పాకిస్థాన్ చేస్తున్న దుర్మార్గాల వల్ల భారత్ అనేక దశాబ్దాలుగా ఉగ్ర సమస్యను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి భారత్ ఉగ్ర దాడులకు గట్టి బదులిస్తోందని అన్నారు. పహల్గాం ఘటన సమయంలో పర్యాటకులను మతం అడిగి మరీ ఉగ్రవాదులు చంపడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు.

ఆపరేషన్ సిందూర్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని.. వాటిలో 2 ప్రధాన ఉగ్ర కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఈ దాడిలో పాక్ ప్రజలకు గానీ, సైనిక స్థావరాలకు గానీ ఎటువంటి నష్టం కలిగించలేదని స్పష్టంచేశారు. కానీ పాక్ సైన్యం మాత్రం. నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై.. ఉగ్రవాదానికి మద్దతు పలికిందని అమిత్ తప్పుబట్టారు. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసిందని.. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమయ్యిందని తెలిపారు. 1965 నుంచి నేటివరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు దేశం తరపున నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పాక్‌పై ఐరోపా దేశాల ద్వంద్వ ప్రమాణాలు

## - విదేశాంగ మంత్రి జై శంకర్

న్యూఢిల్లీ: పాకిస్థాన్ విషయంలో ఐరోపా దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ విధానాలను విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తప్పుబట్టారు. సరిహద్దుల ఆవల నుండి ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ దుష్టబుద్ధిని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ విదేశీ మీడియా, టీవీ ఛానళ్లకు ఇస్తున్న ఇంటర్వ్యూల్లో బాగా ఎండ గడుతున్నారు. తాజాగా ఆయన జర్మనీ మీడియాతో మాట్లాడుతూ ఐరోపా దేశాల వైఖరిని ఆక్షేపించారు. సైనిక పాలనకు, సరిహద్దులో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోన్న పాక్‌కు ఐరోపా దేశాలు మద్దతు ఇవ్వడాన్ని ఆయన ప్రశ్నించారు.

1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కశ్మీర్లో మా సరిహద్దుల వెంట పాక్ రెచ్చగట్టే చర్యలకు పాల్పడుతోంది. ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కలిగిన ఐరోపా దేశాలు.. పాక్ సైనిక పాలనకు మద్దతుగా నిలిచాయి. పశ్చిమ దేశాల నుంచి వచ్చిన మద్దతు ఇంకెవరి నుంచీ రాలేదని జై శంకర్ విమర్శించారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని భారత్ పలుమార్లు ఐరోపా దృష్టికి తీసుకెళ్లింది. అయినా సరే పాకిస్థాన్‌ను ప్రధాన నాటోయేతర దేశంగా అమెరికా గుర్తించింది. దీనిద్వారా కీలకమైన వ్యూహాత్మక భాగస్వాములకు సైనిక, ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ఉగ్రవాదంపై తాను చేపట్టిన పోరాటంలో భాగంగా ఈ గుర్తింపు ఇచ్చినట్లు తన చర్యను అమెరికా సమర్థించుకుంది. ఆ నిర్ణయంపై భారత్ నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిణామాలను ఉద్దేశించే జైశంకర్ తీవ్రంగా స్పందించారు.

ఇంతకుముందు నెదర్లాండ్స్‌కు చెందిన మీడియాకు జై శంకర్ వరుస ఇంటర్వ్యూలు ఇచ్చారు. తన గడ్డపై జరుగుతోన్న ఉగ్రవాద కార్యకలాపాల గురించి పాకిస్థాన్‌కు తెలియదనే ఐరోపా దేశాల వాదనను తీవ్రంగా ఖండించారు. పాక్, ఆ దేశ ఆర్మీ రెండూ ఉగ్రవాద కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయన్నారు. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంతో రగిలిపోతున్నాడన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోలు మృతి

గడ్చిరోలి: ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో యూనిట్ సీ-60, సీఆర్ పీఎఫ్ సంయుక్తంగా గడ్చిరోలి జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. కవండే ప్రాంతంలో ఇటీవల ప్రారంభించిన ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్వోబీ) సమీపంలో మావోయిస్టులు ఉన్నట్లు అందిన సమాచారం ఆధారంగా గురువారం మధ్యాహ్నం ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. భారీ వర్షం మధ్య దాదాపు 300 మంది సీ-60 కమాండోలు, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించారని.. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మావోయిస్టులు కాల్పులు జరపడంతో భద్రతా దళాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు. దాదాపు రెండు గంటల పాటు కాల్పుల అనంతరం భద్రతాదళాలు గాలించగా నలుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో కొన్ని తుపాకులు, వాకీటాకీ, నక్సల్ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల ఛత్తీస్ గఢ్ లోని నారాయణ్పూర్లో జరిగిన ఎన్ కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతతో పాటు 27మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే.

# పాకిస్థాన్‌కు రహస్య సమాచారం చేరవేత

## - ఏటీఎస్ ఆదుపులో ఇద్దరు





నోయిడా: పాకిస్థాన్‌కు రహస్య సమాచారం చేరవేస్తున్నారన్న అనుమానంతో ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) బృందం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొంది. ఢిల్లీలో తుక్కు వ్యాపారం చేసే మొహద్ హరూన్‌ను నోయిడాలో అదుపులోకి తీసుకొన్నారు. అతడికి పాకిస్థాన్ దౌత్య కార్యాలయంలోని ఉద్యోగి ముజమ్మల్ హుస్సేన్‌లో సంబంధాలున్నట్లు గుర్తించారు. ఇతడు సున్నిత సమాచారం చేరవేయడంతోపాటు.. తీవ్రవాద భావజాల వ్యాప్తికి పాల్పడుతున్నట్లు అనుమానం.

హరూనుకు పాక్ దౌత్య సిబ్బంది అయిన ముజమ్మల్‌లో బలమైన సంబంధాలున్నాయని అధికారులు చెబుతున్నారు. వారు నిత్యం కాంటాక్ట్‌లో ఉన్నట్లు గుర్తించారు. హరూనుకు పాకిస్థాన్‌లో బంధుత్వాలు ఉండటంతో.. ముజమ్మల్ వీసాలను ఇప్పించినట్లు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక హరూన్.. పాక్ వీసాలు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి డబ్బులు వసూలు చేసి వివిధ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గుర్తించారు. ఆ సొమ్ములో కొంత కమీషన్ తీసుకొని.. ముజమ్మల్ చెప్పిన వ్యక్తులకు మిగిలిన మొత్తం ఇచ్చేవాడు. అతడు పాక్ దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్నట్లు తెలిసినా.. హరూన్ సహకరించాడని ఏటీఎస్ బృందం చెబుతోంది. దీంతో రహస్య సమాచారం చేరవేసి ఉండొచ్చని సమాచారం. ఇటీవలే ముజమ్మల్ హుస్సేన్‌ను అనుమానిత వ్యక్తిగా ప్రకటించిన భారత్.. అతడిని పాకిస్థాన్‌కు తిరిగి పంపింది.

ఇక అదంపుర్, వారణాసీల్లో నిర్వహించిన ఆపరేషన్లో ఏటీఎస్ బృందం తుపేల్ అనే మరో వ్యక్తిని అరెస్టు చేసింది. అతడు దేశ వ్యతిరేక వాట్సాప్ గ్రూప్‌లో చేరినట్లు గుర్తించారు. దీనిని పాకిస్థాన్‌లోని సంస్థలు నిర్వహిస్తున్నాయి. దీంతోపాటు అతడు కీలక, రహస్య సమాచారాన్ని పాకిస్థాన్‌కు అందించినట్లు గుర్తించారు.

తుఫేల్ పాకిస్థాన్లోని వ్యక్తులు, సంస్థలతో సంబంధాలు నెరుపుతున్నాడని, పాక్‌లో నిషేధానికి గురైన తెహ్రీక్ ఏ లబ్బేక్ సంస్థ వ్యవస్థాపకుడు మౌలానా షాద్ రిజ్వీ వీడియోలను తరచూ షేర్ చేస్తున్నట్లు ఏటీఎస్ అధికారులు గుర్తించారు. గజ్వా ఏ హింద్ తీవ్రవాద సంస్థకు సంబంధించిన కంటెంట్‌ను తేఫేల్ ప్రమోట్ చేస్తున్నాడు. భారత్‌లో షరియా చట్టం తీసుకురావడం వంటి అంశాలను ప్రచారం చేస్తున్నాడు. వారణాసిలోని రాజ్ ఘాట్, నమోఘాట్, జ్ఞానవాపీ మసీదు, వారణాసీ రైల్వే స్టేషన్, జామా మసీద్, ఎర్రకోట, నిజాముద్దీన్ ఫొటోలను పాక్ వ్యక్తులకు షేర్ చేశాడని ఏటీఎస్ వెల్లడించింది. అతడికి పాకిస్థాన్లోని దాదాపు 600 మందితో సంబంధాలు ఉన్నాయి. ఇక ఫైసలాబాద్ లోని నఫీస అనే మహిళతో కూడా అతడు సంభాషిస్తున్నాడు. ఆమె భర్త పాక్ ఆర్మీలో పనిచేస్తున్నాడు. ఈ రెండు కేసులపై వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కీలక నిర్ణయం రాబోతోంది

- **రష్యా-ఉక్రెయిన్‌ను ఉద్దేశించి ట్రంప్ వ్యాఖ్య**



రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య జరుగుతున్న శాంతి చర్చల గురించి ప్రస్తావిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. అందులో ఇరుదేశాల మధ్య ఖైదీల మార్పిడి పూర్తయినట్లు పేర్కొంటూ.. రష్యా-ఉక్రెయిన్‌కు అభినందనలు తెలిపారు. ఇరుదేశాల మధ్య శాంతిచర్చలు సఫలమయ్యాయన్నారు. ఒక్క అడుగే ఓ పెద్ద మార్పునకు కారణమవుతుందని, కీలక నిర్ణయం వెలువడబోతోందని రాసుకొచ్చారు. అయితే, ఖైదీల మార్పిడిని రష్యా, ఉక్రెయిన్ ఇంకా ధ్రువీకరించలేదు. ఈ నెలలో ఇరుదేశాల మధ్య ఇస్తాంబుల్ వేదికగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో 1,000 మంది ఖైదీలను మార్పిడి చేసుకోవడానికి మాస్కో, కీవ్ అంగీకరించిన తర్వాత ట్రంప్ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తాజాగా జరిగిన ముందస్తు ఖైదీల మార్పిడిలో ఇరుదేశాలు 205మంది సైనికులను విడుదల చేశాయి. ఇటీవల ఇరుదేశాలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన అనంతరం మీడియా ప్రకటన వెలువరుస్తూ.. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయన్న ఆశాభావం వ్యక్తంచేశారు. అయితే యుద్ధం ముగించే ఉద్దేశం రష్యాకు ఉన్నట్లు తనకు అనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ.. శాంతిస్థాపన పురోగతికి పలు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రష్యా నిబద్ధతను ట్రంప్ అంగీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే శాంతిస్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇరుదేశాల్లో శాంతి కోసం ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమని పేర్కొన్నారు. కాగా కాల్పుల విరమణకు ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

## యాపిల్‌కు మళ్లీ టారిఫ్ వార్నింగ్



ఐఫోన్ల తయారీకి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'యాపిల్' సంస్థను మరోసారి హెచ్చరించారు. "అమెరికాలో విక్రయించే ఐ ఫోన్లను యుఎస్‌లోనే తయారు చేయాలి. భారత్ లేదా మరో దేశంలో కాదని టిమ్ కుక్‌కు ఇదివరకే తెలియజేశా. అలా కుదరదంటే.. కనీసం 25 శాతం సుంకాన్ని అమెరికాకు చెల్లించాల్సిందే" అని అధ్యక్షుడు ట్రంప్ సొంత సామాజిక వేదిక ట్రూత్ సోషల్లో పోస్టు చేశారు. ఆ వెంటనే యాపిల్ షేర్ విలువ మూడు శాతం పతనమైనట్టు తెలుస్తోంది. చైనాపై అమెరికా సుంకాల ప్రభావం నేపథ్యంలో ఐఫోన్ల తయారీని భారత్‌లో చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు యాపిల్ ఇదివరకే వెల్లడించింది. ఈ విస్తరణ ప్రక్రియపై ఇటీవల స్పందించిన ట్రంప్.. దాన్ని నిలిపివేయాలని యాపిల్‌కు సూచించారు. భారత్‌లో యాపిల్ భారీగా తయారీ కార్యక్రమాలు చేపడుతోందని.. అది తనకు ఇష్టం లేదనే విషయాన్ని ఖతార్ పర్యటన సందర్భంగా ట్రంప్ వెల్లడించారు. తాజాగా ఇదే విషయంపై మళ్లీ స్పందించిన ఆయన.. అమెరికాలో తయారు చేయకుంటే సుంకాలు చెల్లించక తప్పదంటూ యాపిల్‌ను హెచ్చరించడం గమనార్హం.

**ఈయూ దేశాలపై 50శాతం సుంకం**

ఈయూ దేశాలపై ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. ఆయా దేశాలపై 50శాతం సుంకం విధిస్తామని, జూన్ 1నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈయూతో జరిపిన చర్చలు ఫలవంతం కాలేదని, చర్చలు నిలిచిపోయిన నేపథ్యంలో ఈ సుంకాలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు.



# ఆస్ట్రేలియాలో వరదలు

ఆస్ట్రేలియాలోని న్యూసౌత్ వేల్స్‌కు భారీగా వరదలు వచ్చాయి. వీటిల్లో దాదాపు 50 వేలమందికి పైగా చిక్కుకుపోయారు. దీనిని ప్రకృతి విపత్తుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థాయిలో వర్షాలను ఇటీవల కాలంలో చూడలేదని స్థానికులు చెబుతున్నారు. భారీ వర్షాల కారణంగా సిడ్నీ, న్యూకాస్టల్ తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇక న్యూసౌత్ వేల్స్ దక్షిణ ప్రాంతంలో కూడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనేస్ పర్యటించారు. తాము మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులను చూస్తున్నామని చెప్పారు. బాధితులు ఒంటరి వారు కాదని.. వారి వెంటే తాము ఉన్నట్లు వెల్లడించారు. అత్యవసర సహాయ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ వరదల సందర్భంగా ఆ రాష్ట్ర అత్యవసర సేవల సంస్థ 24 గంటల్లో 535 మందిని కాపాడింది. భారీ వర్షాల కారణంగా వేల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. పునరావాస కేంద్రాలను తెరిచారు. ఈ వరదలకు టారే అనే పట్టణం తీవ్రంగా ప్రభావితమైంది. అక్కడ ఉన్న నది 20.6 అడుగుల ఎత్తున ప్రవహిస్తోంది. గతంలో ఎన్నడూ వరదనీరు ఈ స్థాయికి చేరుకోలేదు.

# జమాన్ చేతికి బంగ్లా పగ్గాలు?

**రాజీనామాకు సిద్ధమవుతున్న యూనస్ - ఆర్మీ చీఫ్‌తో విభేదాలే కారణమంటూ కథనాలు**

బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ రాజీనామాకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. దేశంలోని రాజకీయ పార్టీలు ఐక్యంగా లేకపోతే తాను పనిచేయలేనంటూ ఆయన చెప్పడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అయితే, యూనస్ తర్వాత బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ ఆ పదవి చేపట్టబోతున్నారా? అసలు యూనస్, జమాన్ మధ్య విభేదాలకు దారితీసిన కారణాలేంటనే అంశం ఆసక్తికరంగా మారింది. రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనలతో గత ఏడాది షేక్ హసీనా ప్రధాని పదవిని కోల్పోయి, ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఆగస్టు 5న ఆమె గద్దెదిగగా, అప్పటికి దాదాపు రెండు నెలల క్రితం జూన్ 23న బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా వకార్ నియమితులయ్యారు. అయితే, అతడి గురించి హసీనాను భారత్ ఏడాది ముందే హెచ్చరించినట్టు సమాచారం. జమాన్ పాక్ అనుకూల వ్యక్తి అని, అతడితో జాగ్రత్తగా వ్యవహరించాలని భారత జాతీయ భద్రతా మండలికి చెందిన కొందరు ఉన్నతస్థాయి అధికారులు ఆమెను అప్రమత్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయినప్పటికీ నాటి హసీనా సర్కార్ అతడి నియామకానికే మొగ్గుచూపింది. 59 ఏళ్ల వకార్-ఉజ్-జమాన్ నాలుగు దశాబ్దాలపాటు మిలిటరీలో ఉన్నారు. డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. గతంలో ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ విభాగంలో ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గానూ పనిచేశారు. చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా విధులు నిర్వర్తించారు. ఆర్మీని ఆధునీకీకరించడంలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలను గుర్తించిన హసీనా ప్రభుత్వం.. గతేడాది జూన్‌లో మూడేళ్ల



యూనస్, జమాన్ మధ్య విభేధాలు..

పదవీకాలంపై సైన్యాధిపతిగా నియమించింది. అయితే ఈ పదవిలో నిమితులైన కొద్ది రోజుల్లోనే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. వాటిని నియంత్రించాల్సిన సైన్యాధిపతి అప్పటి ప్రధాని హసీనాకు అల్టిమేటం ఇచ్చినట్టు వార్తలొచ్చాయి. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో రాజీనామా చేయాలంటూ సైన్యం హసీనాకు 45 నిమిషాల గడువు ఇచ్చింది. దీంతో ఆమె పదవినుంచి దిగిపోయి సోదరి షేక్ రెహానాతో కలిసి దేశాన్ని వీడాల్సిన పరిస్థితులకు దారి తీయడం తెలిసిందే. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. మాజీ సైన్యాధిపతి ముస్తఫిజుర్ రెహమాన్ కుమార్తెను జమాన్ వివాహం చేసుకున్నారు. షేక్ హసీనాకు ముస్తఫిజుర్ రెహమాన్ వరసకు మామయ్య అవుతారు.

ప్రస్తుతం యూనస్, జమాన్ మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. 2009లో జరిగిన ఘర్షణల్లో 57మంది ఆర్మీ అధికారులు, మరో 16మంది హత్యకు గురైన ఘటనలో కోర్టు 300మందిని దోషిగా తేల్చింది. అయితే ఇప్పుడు యూనస్ తాత్కాలిక ప్రభుత్వం పర్యవేక్షణలో వారు విడుదలయ్యారు. అలాగే, ఎన్నికలు నిర్వహణ ఆలస్యం కావడం కూడా విభేదాలకు మరో కారణమని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతోపాటు అమెరికా జోక్యం జమాన్‌కు చికాకు పెట్టిస్తోందట. మయన్మార్ సరిహద్దులో మానవతా కారిడార్ ఏర్పాటు ప్రతిపాదనకు ప్రస్తుత ప్రభుత్వం ఆమోదం తెలపడం సైన్యానికి రుచించలేదు. అది బ్లడీ కారిడార్ అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

బంగ్లాదేశ్ తూర్పు సరిహద్దుల్లోని చట్టోగ్రామ్ ప్రాంతంనుంచి మానవతా కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్నది ప్రతిపాదన. మయన్మార్‌లో అంతర్యుద్ధం, భూకంపం కారణంగా తీవ్రంగా నలిగిపోతున్న రఖైన్ ప్రాంతంలోని 20 లక్షలమంది పౌరులకు మానవతా సాయం అందించాలన్నది ఉద్దేశం. దీని వెనుక ఐరాస ఉన్నప్పటికీ మద్దతు మాత్రం అమెరికాదని తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను దాదాపు అన్ని పార్టీలు వ్యతిరేకించాయి. ఇది తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించడంతో పాటు అమెరికా భౌగోళిక రాజకీయ అనుకూలంగా మారుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. రోహింగ్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడటంతో లక్షలమంది బంగ్లాదేశ్‌కు వలస వచ్చారు.

అరకాన్ ఆర్మీ ఇటీవల కాలంలో సెయింట్ మార్టిన్స్ ద్వీపంపై హక్కును ప్రకటించుకోగా.. బంగ్లాదేశ్ ప్రభుత్వం దాన్ని తోసిపుచ్చింది. బంగాళాఖాతంలో పలు దేశాల మధ్యలో ఈ ద్వీపం ఉండటంతో అమెరికా దృష్టి దీనిపై ఎప్పటి నుంచో ఉంది. ఇక్కడ సైనిక స్థావరం నిర్మిస్తే.. ప్రపంచ వాణిజ్యానికి ఎంతో కీలకమైన మలక్కా జలసంధిపై నేరుగా దానికి పట్టు లభిస్తుందని భావిస్తోంది. హసీనా దీనిని వ్యతిరేకించారు. తన పదవి పోవడానికి అది కూడా ఓ కారణమని గతంలో ఆమె ఆరోపించారు. ఇప్పుడు జమాన్, యూనస్ మధ్య వివాదానికి కూడా ఇదో కారణంగా కనిపిస్తోంది. ఇక హసీనా దిగిపోయినప్పుడు జమాన్ పదవి చేపడతారని వార్తలు రాగా.. తాజా పరిస్థితుల నేపథ్యంలో మళ్లీ అలాంటి ఊహాగానాలే వినబడుతున్నాయి.

## 16 బంతుల్లో హాఫ్ సెంచరీ..
# 29 ఏళ్ల రికార్డ్ బద్దలు కొట్టిన మాథ్యూ




సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఆల్‌టైమ్ వన్డే రికార్డును వెస్టిండీస్ బ్యాటర్ మాథ్యూ ఫోర్డ్ సమం చేశాడు. 10 ఏళ్ల తర్వాత ఈ అరుదైన ఫీట్ సాధించాడు. వన్డే క్రికెట్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డ్ ఏబీ డివిలియర్స్ పేరిటనే ఉంది. 2015లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఏబీ డివిలియర్స్ 16 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించి ఈ రికార్డ్ నమోదు చేశాడు.

అప్పటి నుంచి ఈ రికార్డ్ చెక్కు చెదరకుండా ఉంది. తాజాగా ఈ రికార్డ్‌ను మాథ్యూ ఫోర్డ్ సమం చేశాడు. ప్రస్తుతం వెస్టిండీస్.. ఐర్లాండ్ పర్యటనలో ఉంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలో మాథ్యూ ఫోర్డ్ ఈ ఘనతను అందుకున్నాడు. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న మాథ్యూ ఫోర్డ్ మొత్తం 19 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్స్‌లతో 58 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య 29 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. 1996లో పాకిస్థాన్‌పై జయసూర్య 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ రికార్డ్‌ను ఏబీ డివిలియర్స్ 2015లో అధిగమించగా.. తాజాగా మాథ్యూ ఫోర్డ్ బ్రేక్ చేశాడు.

**వన్డేల్లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన బ్యాటర్లు**

1.ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా): 16 బంతుల్లో 50 పరుగులు (vs వెస్టిండీస్, జొహన్నెస్‌బర్గ్, 2015)
2. మాథ్యూ ఫోర్డ్ (వెస్టిండీస్): 16 బంతుల్లో 50 పరుగులు (vs ఐర్లాండ్, డబ్లిన్, 2025)
3. సనత్ జయసూర్య (శ్రీలంక): 17 బంతుల్లో 50 పరుగులు (vs పాకిస్తాన్, సింగపూర్, 1996)
4. కుశాల్ పెరీరా (శ్రీలంక): 17 బంతుల్లో 50 పరుగులు (vs పాకిస్తాన్, పల్లెకెలె, 2015)
5.మార్టిన్ గప్టిల్ (న్యూజిలాండ్): 17 బంతుల్లో 50 పరుగులు (vs శ్రీలంక, క్రైస్ట్‌చర్చ్, 2015)
6. లియామ్ లివింగ్‌స్టోన్ (ఇంగ్లాండ్): 17 బంతుల్లో 50 పరుగులు (vs నెదర్లాండ్స్, ఆమ్‌స్టర్‌వీన్, 2022)

**వన్డేల్లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన భారత బ్యాటర్లు**

1.అజిత్ అగార్కర్: 21 బంతుల్లో 50 పరుగులు (vs జింబాబ్వే, రాజ్‌కోట్, 2000)
2. మహమ్మద్ అజారుద్దీన్: 21 బంతుల్లో 50 పరుగులు (vs న్యూజిలాండ్, వడోదర, 1988)
3. కపిల్ దేవ్: 22 బంతుల్లో 50 పరుగులు (vs వెస్టిండీస్, బెర్బిస్, 1983)
4. వీరేందర్ సెహ్వాగ్: 22 బంతుల్లో 50 పరుగులు (vs కెన్యా, పార్ల్, 2001)
5. రాహుల్ ద్రవిడ్: 22 బంతుల్లో 50 పరుగులు (vs న్యూజిలాండ్, హైదరాబాద్, 2003)
6. యువరాజ్ సింగ్: 22 బంతుల్లో 50 పరుగులు (vs బంగ్లాదేశ్, ఢాకా, 2004)

**వర్షంతో మ్యాచ్ రద్దు**

వెస్టిండీస్ వర్సెస్ ఐర్లాండ్ మధ్య జరిగిన రెండో వన్డే వర్షం కారణంగా రద్దయ్యింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 352 పరుగులు చేసింది. కీసీ కార్టీ(109 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 102) సెంచరీతో చెలరేగగా.. మాథ్యూ ఫోర్డ్(19 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్స్‌లతో 58), షైహోప్(57 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49)కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఐర్లాండ్ బౌలర్లలో లియామ్ మెక్‌కార్తీ(3/66) మూడు వికెట్లు తీయగా.. జోష్ లిటిల్(2/89), బ్యారీ మెక్‌కార్తీ(2/68) రెండేసి వికెట్లు తీసారు.

# సీజన్ చివర్లో చెలరేగిన ఎస్ఆర్‌హెచ్

## 42 పరుగుల తేడాతో బెంగళూరు పరాజయం




ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో విజయాన్ని నమోదు చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో లక్నో వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 42 పరుగుల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. బౌలింగ్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ మలింగా నిప్పులు చెరిగి సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఓటమితో ఆర్‌సీబీ టాప్-2లో నిలిచే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(47 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 94 నాటౌట్), అభిషేక్ శర్మ(17 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 34) రాణించారు. ఆర్‌సీబీ బౌలర్లలో రోమారియో షెపర్డ్(2/14) రెండు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, లుంగి ఎంగిడి, సుయాష్ శర్మ, కృనాల్ పాండ్యా తలో వికెట్ తీసారు.

అనంతరం ఆర్‌సీబీ 19.5 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌటైంది. ఫిల్ సాల్ట్(32 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62), విరాట్ కోహ్లీ(25 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 43)టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ప్యాట్ కమిన్స్(3/28) మూడు వికెట్లు తీయగా.. ఇషాన్ మలింగా(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. జయదేవ్ ఉనాద్కత్, హర్ష్ దూబే, నితీష్ కుమార్ రెడ్డి, హర్షల్ పటేల్ తలో వికెట్ తీసారు.

**అదిరిపోయే ఆరంభం..**

భారీ లక్ష్యఛేదనలో ఆర్‌సీబీకి ఆశించిన శుభారంభం దక్కింది. ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ దూకుడుగా తమ ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. ఆరంభంలో కాస్త ఇబ్బంది పడిన ఫిల్ సాల్ట్ ఆ తర్వాత చెలరేగాడు. దాంతో ఆర్‌సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది. ఆ వెంటనే హర్ష్ దూబే బౌలింగ్‌కు రాగా విరాట్ కోహ్లీ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 80 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మరోవైపు ఫిల్ సాల్ట్ 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దేవదత్ పడిక్కల్ స్థానంలో జట్టులోకి వచ్చిన మయాంక్ అగర్వాల్(11) తీవ్రంగా నిరాశపరిచాడు. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. జితేశ్ శర్మ వచ్చి రావడంతో భారీ సిక్స్‌లు బాదగా.. రజత్ పటీదార్ అతనికి అండగా నిలిచాడు.

**మలుపు తిప్పిన నితీష్, ఇషాన్**

14 ఓవర్లలోనే 163 పరుగులు చేయడంతో ఆర్‌సీబీ విజయం లాంఛనమేనని అంతా అనుకున్నారు. కానీ 15వ ఓవర్ వేసిన నితీష్ కుమార్ రెడ్డి 4 పరుగులే ఇచ్చి ఆర్‌సీబీ బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చాడు. దాంతో ఇషాన్ మలింగా వేసిన మరుసటి ఓవర్‌లో ఆర్‌సీబీ రెండు వికెట్లు కోల్పోయింది.

రజత్ పటీదార్ అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌటవ్వగా.. డేంజరస్ రొమారియో షెపర్డ్ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. దాంతో ఆర్‌సీబీ మరింత ఒత్తిడికి గురైంది. చేధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడంతో భారీ షాట్లకు ప్రయత్నించి వరుసగా పెవిలియన్ చేరారు. జితేశ్ శర్మ(24)ను ఉనాద్కత్ ఔట్ చేయగా.. టీమ్ డెవిడ్‌ను ఇషాన్ మలింగా, భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యాలను కమిన్స్ ఔట్ చేశాడు. యశ్ దయాల్‌ను హర్షల్ పటేల్ పెవిలియన్ చేర్చి ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

# వివాదంలో పంజాబ్ జట్టు



ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ అసాధారణ ప్రదర్శన చేస్తుంటే.. మరోవైపు ఆ జట్టు యజమానులు అనవసర వివాదాలతో కోర్టుకెక్కారు. అయ్యర్ అసాధారణ కెప్టెన్సీ.. పాంటింగ్ పర్యవేక్షణ.. కుర్రాళ్ల అద్భుత ప్రదర్శనతో పంజాబ్ కింగ్స్ 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. టాప్-2 ప్లేస్‌కు పంజాబ్ కింగ్స్ చేరువవ్వగా.. మరోవైపు ఆ జట్టు ఓనర్ల మధ్య వివాదం చెలరేగింది.

ఆ జట్టు సహ యాజమాని, బాలీవుడ్ బ్యూటీ ప్రీతి జింటా కోర్టుకెక్కింది. జట్టు సహ యజమానులైన మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై ఆమె చండీగఢ్ కోర్టులో కేసు వేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఇద్దరూ సమావేశం నిర్వహించి కొత్త డైరెక్టర్‌గా మునీశ్ ఖన్నాను నియమించారని, ఆ నియామకాన్ని నిలిపివేయాలని తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కంపెనీ అమలు చేయకుండా చూడాలని కోరింది. ఈ కేసు పరిష్కారమయ్యేవరకు తాను, కరణ్‌పాల్ లేకుండా బోర్డు సమావేశాలు నిర్వహించకుండా చూడాలని ప్రీతి జింటా తన పిటిషన్‌లో కోర్టును కోరింది.

నెస్ వాడియా, ప్రీతి జింటా, మోహిత్ బర్మాన్ ముగ్గురు కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ ఈ కంపెనీదే.

గత నెల 21న నిర్వహించిన కంపెనీ సర్వసభ్య సమావేశంలో ప్రీతి జింటా, మరో డైరెక్టర్ కరణ్ పాల్‌తో కలిసి హాజరైంది. అయితే ఈ సమావేశంలో మునీశ్ ఖన్నాను డైరెక్టర్‌గా నియమించడాన్ని ఈ ఇద్దరూ వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే వివాదం చెలరేగింది. కంపెనీ రూల్స్, ఇతర సెక్రటేరియల్ నిబంధనలకు విరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని ఆమె ఆరోపించింది.

ఈ భేటీకి సంబంధించిన అభ్యంతరాలను ప్రీతి జింటా ఈమెయిల్ రూపంలో తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొంది.

నెస్ వాడియాతో ప్రీతి జింటాకు విభేదాలు తలెత్తడం ఇదే తొలిసారి కాదు. 2014 ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా నెస్ వాడియా తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని, లైంగిక వేధింపులకు గురి చేశాడని ఆరోపించింది. నెస్ వాడియాపై ముంబైలోని మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదు చేసింది. ఆ కేసును కోర్టు కొట్టేసి బయటే పరిష్కరించుకోవాలని చెప్పింది.

# ఈ కథ అందరికీ తెలియాలి..

సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2' ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఆగస్టు 14న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దర్శకుడు తొలిసారి ఈ సినిమాపై పోస్టు పెట్టారు. నటీనటులతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. "మరికొన్ని వారాల్లో మా చిత్రం మీ ముందుకు వస్తుంది. ఈ సినిమా గురించి మీకు ఆసక్తికర విషయాలు చెప్పడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. ఈ సినిమాను రూపొందించడానికి నాలో స్ఫూర్తినింపిన విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నా. ఈ స్క్రిప్ట్ వినగానే ఆశ్చర్యపోయాను. అదే ఈ సినిమాను తెరకెక్కించడానికి ప్రధాన కారణం. ఎన్నో సవాళ్లు కూడా ఎదురయ్యాయి. ఈ సినిమా కథ గురించి అందరూ తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నా. నా స్నేహితురాలు కియారా అద్వాణీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలనుకుంటున్నా. ఆమె అద్భుతంగా నటించింది. అలాగే ఈ రెండేళ్లలో ఆదిత్య చోప్రానుంచి నేను





ఎన్నో విషయాలు నేర్చుకున్నా, హృతిక్, ఎన్టీఆర్‌లతో కలిసి పనిచేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది" అని తెలిపారు.




# ఆధ్యాత్మిక ఐశ్వర్యం!



22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్. మొదటిరోజు హాఫ్‌వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించిన ఆమె.. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. "ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్స్‌పై భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్స్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు.

# రాజాసాబ్ టీజర్ త్వరలోనే..



ప్రస్తుతానికి పాన్ ఇండియా హీరో ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు మారుతీతో చేస్తున్న ఇంట్రెస్టింగ్ హారర్ కామెడీ "ది రాజా సాబ్". భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.. ముందు టీజర్‌పట్ల ఆసక్తి నెలకొంది. అయితే ఈ మే మిడ్‌లోనే ఇది ఉంటుందని మారుతీ ఆ మధ్య హింట్ ఇచ్చారు కానీ ఇపుడువరకు ఎలాంటి అప్డేట్ మళ్ళీ లేదు. ఇక ఫైనల్‌గా అసలు టీజర్ ఉందా? లేదా? అనేది మారుతీ సన్నిహితుడు అలాగే తనకి సహా నిర్మాత కూడా అయినటువంటి మాస్ మూవీ మేకర్స్ నిర్మాత ఎస్‌కెఎన్ లేటెస్ట్‌గా క్లారిటీ ఇవ్వడం జరిగింది. మారుతీతో రీసెంట్‌గానే మాట్లాడ్డం జరిగిందని, ప్రస్తుతం రాజా సాబ్ పనుల్లోనే బిజీగా ఉన్నారని, రానున్న రెండు వారాల్లోనే టీజర్ రాబోతుందని అసలు విషయం రివీల్ చేశారు. సో డార్లింగ్ ఫ్యాన్స్ ఇంకొక్క రెండు వారాలు ఓపిక పడితే సరిపోతుందని చెప్పాలి.

# ఆ విషయంలో దురదృష్టవంతుడినే

'థగ్ లైఫ్' అంటూ ప్రేక్షకులను పలరించేందుకు సిద్ధమయ్యారు అగ్ర కథానాయకుడు కమల్ హాసన్. మణిరత్నం దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా జూన్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ప్రచారంలో పాల్గొన్న కమల్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మలయాళ ఇండస్ట్రీపై తనకున్న అభిమానాన్ని వివరించారు. పరిశ్రమలోని దిగ్గజ దర్శక నిర్మాతలతో వర్క్ చేయలేకపోయినందుకు బాధపడ్డారు. మలయాళ పరిశ్రమలో అవకాశాల గురించి మాట్లాడుతూ.. "నా కంపెనీని నడపడానికి నేను ఇప్పటికీ సంపాదన వెంట పరుగెడుతున్నాను. నిజానికి నా దగ్గర ఉన్న డబ్బుకంటే ఎక్కువ అవసరం లేదు. కానీ, నా సినిమాలు తీయడానికి మరింత డబ్బు అవసరం. అందుకే ఆర్థికంగా బలపడడం కోసం మాలీవుడ్ ఇండస్ట్రీని ఎంచుకున్నాను. నేను ఒక విషయంలో దురదృష్టవంతుడిని. ఈ రంగంలోకి ప్రవేశించినప్పటికీ ఎం.టీ వాసుదేవన్ నాయర్, మృణాల్ సేన్ వంటి దిగ్గజాలతో నేను సినిమాలు చేయలేకపోయాను" అని చెప్పారు. సినిమా ఫలితాల గురించి మాట్లాడుతూ.. "నేను మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి నటించడం మొదలుపెట్టాను. ప్రతిరోజూ



మంచి రోజుగానే భావిస్తాను. అందుకే సినిమా విడుదల రోజు ఆందోళన చెందను. ఈ పరిణితి అనుభవాన్ని బట్టి వస్తుంది. ప్రతి సినిమా విజయం సాధించాలని కోరుకుంటాం. భారీ బడ్జెట్‌తో దాన్ని నిర్మిస్తాం. ఒక్కోసారి అనుకున్న ఫలితం రాదు. అప్పుడు కొన్నిసార్లు ఆడియన్స్‌ను నిందిస్తాం. మరికొన్నిసార్లు మనల్ని మనమే నిందించుకుంటాం. దీన్ని అంగీకరించడానికి కొంత సమయం పడుతుంది. వయసు, అనుభవం మనకు ఎన్నో విషయాలు నేర్పుతాయి" అని వివరించారు.

# చెప్పిన డేట్‌కే కాంతార ప్రీక్వెల్




కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1'. 2022లో విడుదలై విజయాన్ని అందుకున్న 'కాంతార'కు ఇది ప్రీక్వెల్‌గా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా వాయిదా పడనుందంటూ కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వీటిపై చిత్రబృందం స్పందించింది. అనుకున్న సమయానికే సినిమాను విడుదల చేస్తామని వెల్లడించింది. "మేము అనుకున్న ప్రకారమే షెడ్యూల్స్ పూర్తి చేస్తున్నాం. మా ప్రణాళికలకు తగినట్లే షూటింగ్ జరుగుతోంది. అక్టోబర్ 2న చిత్రం థియేటర్స్‌లో విడుదలవుతుంది. మమ్మల్ని నమ్మండి. వేచి ఉండడం ఎంత విలువైనదో మీకే అర్థమవుతుంది. ఈ సినిమాపై వస్తోన్న ఊహాగానాలకు దూరంగా ఉండండి. అలాగే అనధికారిక ప్రకటనలను షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం" అని చిత్రబృందం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఇప్పటికే ప్రకటించిన తేదీనే (అక్టోబరు 2) 'కాంతార 1' బాక్సాఫీసు ముందుకొస్తుందని మరోసారి స్పష్టం చేసింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్ శెట్టి హీరోగా నటించిన 'కాంతార' రూ.16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడినుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార' ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార చాప్టర్ 1'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# మళ్లీవస్తున్న అవతార్ -2

వరల్డ్ వైడ్‌గా భారీ వసూళ్ల సొంతం చేసుకున్న చిత్రాల్లో హాలీవుడ్ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ అవతార్ ఒకటి. దర్శకుడు జేమ్స్ కేమరూన్ తెరకెక్కించిన ఈ విజువల్ వండర్స్ వరల్డ్ వైడ్‌గా బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచాయి. అయితే గత కొన్నేళ్ల కితమే అవతార్ 1కి సక్సెసర్ అవతార్ పార్ట్ 2 –అవతార్ ది వే ఆఫ్ వాటర్ వచ్చి సంచలనం సెట్ చేసింది. మరి ఈ చిత్రాన్ని ఫైనల్‌గా మేకర్స్ మళ్లీ రీ రిలీజ్‌కి తీసుకొస్తున్నట్టుగా అనౌన్స్ చేశారు. ఒక్కవారం మాత్రమే లిమిటెడ్ ఎంగేజ్ మెంట్‌గా థియేటర్స్‌లో రీ రిలీజ్‌కి డేట్‌ని ఇచ్చేసారు. రానున్న అక్టోబర్ 3నుంచి థియేటర్స్‌లో సందడి చేయనుంది అని కన్ఫర్మ్ చేశారు. మరి ఇది మాత్రం మళ్లీ చూడాలి అనుకునేవారికి బిగ్ ట్రీట్ ఇచ్చే అప్డేట్ అని చెప్పవచ్చు. అయితే ఇది




ప్రపంచవ్యాప్తంగా ఉంటుందా లేక ఓవర్సీస్ మార్కెట్‌లోనేనా అనేది రివీల్ కావాల్సి ఉంది.